Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 4 సంచిక : 164

పేజీలు - 8 వెల- రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

మంగళవారం 06, ఫిబ్రవరి-2024

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## విద్యార్థినుల ఆత్మహత్యపై అనుమానాలు



3లో..

# వచ్చేఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమికి 400 సీట్లు

- 370సీట్లతో బిజెపి మూడోసారి అధికారం చేపడుతుంది
- విపక్షాలకు అక్కడ కూడర్చునే అలవాటు అయ్యింది
- కాంగ్రెస్ బలమైన ప్రతిపక్షంగా వ్యవహరించడంలో విఫలం
- రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంలో ప్రధాని మోడీ విసుర్లు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి5 : విపక్షాలు చాలాకాలం అటువైపే ఉండాలని సంకల్పం తీసుకున్నాయని, వారి కోరికను భగవంతుడు నెరవేరుస్తాడని భావిస్తున్నానని ప్రధాని మోదీ అన్నారు. దశాబ్దాల తరబడి అధికారంలో ఉన్నందున... అంతే సమయం ప్రతిపక్షంలో ఉండాలని వారు కోరుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా మోదీ లోక్‌సభలో మాట్లాడారు. దేశ ప్రగతి ప్రస్థానాన్ని రాష్ట్రపతి వివరిస్తే.. దానిని కూడా ప్రతిపక్షాలు తప్పుబడు తున్నాయన్నారు. ఎన్నికల తర్వాత వారంతా ప్రేక్షకుల సీట్లకే పరిమితమవుతారని వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో ఓటమి కోసమే వారు తీవ్రంగా కష్టపడుతున్నారని చురకలంటించారు. వంద రోజుల్లో మూడోసారి ఎన్డీయే అధికారంలోకి రాబోతోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఎన్డీయే తిరిగి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అబ్ కీ బార్ మోదీ సర్కార్ అని ఖర్గే కూడా అంటున్నారని నవ్వుతూ చెప్పారు. బీజేపీకి 370కి పైగా సీట్లు వస్తాయని, ఎన్డీయేకు 400కు పైనే సీట్లు వస్తాయన్నారు.ప్రతిపక్షాలు ఈసారి కూడా ప్రతిపక్షంలోనే ఉంటారని ప్రధాని తెగేసి చెప్పారు. ప్రతిపక్షంలో ఉండటం కాంగ్రెస్ నేతలకు అలవాటైందని విమర్శించారు. కాంగ్రెస్ మళ్లీ ఒకే ప్రాడెక్ట్‌ను మళ్లీ లాంచ్ చేసే ప్రయత్నం చేస్తోందని పరోక్షంగా రాహుల్ గాంధీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. విఫల ప్రాడెక్ట్‌ను ఎన్ని సార్లు లాంచ్ చేస్తారని ప్రశ్నించారు. కుటుంబ రాజకీయాలకు కాంగ్రెస్ పరాకాష్ట అని విమర్శించారు. ఇతర విపక్ష పార్టీలను మిగతా 3లో..

## ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసు విచారణ

- ఇడి పిటిషన్‌పై విచారణ 16కు వాయిదా



న్యూఢిల్లీ,ఫిబ్రవరి5 : ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కవిత ఈడీ కేసు పిటిషన్‌పై విచారణ ఈనెల 16వ తేదీకి వాయిదా పడింది. అదే రోజున తుది విచారణ చేపడతామని సుప్రీంకోర్టు తెలిపింది. విచారణ సందర్భంగా ఈడీ నోటీసులకు కవిత హాజరుకా వడంలేదని సుప్రీంకోర్టు దృష్టికి తెచ్చిన అడిషినల్ సొలిసిటర్ జనరల్. ఈ ?క్రమంలో ఈడీ నోటీసులను సవాల్ చేయడం వల్లే హాజరుకాలేదని చెప్పిన కవిత తరఫు లాయర్ కపిల్ సిబల్. అనంతరం, కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. అభిషేక్ బెనర్జీ, నళిని చిదంబరం, కవిత కేసులను ఉమ్మడిగా విచారిస్తామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈనెల 16వ తేదీన తుది వాదనలకు సిద్ధంగా ఉండాలని కోర్టు సూచించింది. కాగా, ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) కవితను పలుమార్లు విచారించిన విషయం తెలిసిందే. దీంతో, ఈడీ విచారణపై కవిత సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో లిక్కర్ కేసులో తనకు ఈడీ ఇచ్చిన సమన్లు రద్దు చేయాలని పిటిషన?? దాఖలు చేశారు. ఈ కేసుకు సంబంధించి తనపై ఎలాంటి బలవంతపు చర్యలు ఈడీ తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని సుప్రీం కోర్టును కవిత కోరారు.

## ఖమ్మంలో నలుగురు విదేశీయులు అరెస్ట్



ఖమ్మం,ఫిబ్రవరి5 : నలుగురు బంగ్లాదేశ్ వ్యక్తులు ఖమ్మంలో అక్ర మంగా నివాసం ఉంటున్నట్లు పోలీసులు గుర్తించారు. వీరంతా నకిలీ పత్రాలతో ఆధార్ సహా వివిధ ధ్రువపత్రాలు పొందారు. వీరిలో ఇద్దరికి ఇండియా పాస్‌పోర్టులు కూడా ఉండటం విశేషం. నకిలీ పత్రాలతో భారత్ లో ఉంటున్న నలుగురు నిందితుల్ని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులను మొహమ్మద్ సాగర్ (బోద సాగర్) (24), మొహమ్మద్ నూర్‌నబీ (షేక్ నూర్‌నబీ) (32), మహమ్మద్ అమినూర్ మండల్ (26) షేక్ జమీర్ (మహమ్మద్ జమీర్) (30)గా గుర్తించారు. ఈ కేసుకు సంబంధించిన దర్యాప్తు వివరాలను ఖమ్మం పోలీసు కమిషనర్ సునీల్‌దత్ వెల్లడించారు. శాగురి ఖాతూన్ (శిల్ప) చాలా ఏళ్ల కిందట బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా ముంబయికి వచ్చి పని చేసుకునేది. అక్కడ ఖమ్మం నివాసి అయిన బోడ రాములుతో పరిచయం ఏర్పడింది. తర్వాత బోడ రాములతో సహజీవనం చేసింది. వీరికి ఒక బాబు పుట్టాడు. అనంతరం శిల్ప బంగ్లాదేశ్ వెళ్లి తన సోదరులైన నూర్‌నబీ, మొహమ్మద్ సాగర్‌లను ముంబైకి తీసుకువచ్చింది. అనంతరం వీరంతా ఖమ్మంకి చేరుకున్నారు. బోడ రాములు తండ్రిగా, శిల్పను తల్లిగా పేర్కొంటూ సాగర్ కు ఆధార్ సంపాదించుకుని.. ఖమ్మం శ్రీనివాస నగర్‌లో నివాసం ఉంటన్నారు. వీరంతా సెంట్రింగ్ పనులు చేసుకుం టూ జీవనం సాగిస్తున్నారు. తర్వాత వీరి బంధువైన షేక్ జమీర్ బంగ్లా దేశ్ నుంచి ఇండియాకి వచ్చేశాడు. నాలుగో నిందితుడైన మండల్ సైతం 11 ఏళ్ల కిందటే బంగ్లాదేశ్ నుంచి మిగతా 3లో..

## పోటీ పరీక్షల్లో అక్రమాలకు పాల్పడితే కఠిన శిక్షలు

- మాల్‌ప్రాక్టీస్‌పై కేంద్రం ఉక్కుపాదం
- కొత్త చట్టాన్ని పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్రం

వివరాలు 2లో..

## హామీలు నెరవేర్చని రేవంత్ అసలు రండ

- తెలంగాణ తెచ్చిన వీరుడు కెసిఆర్
- మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఎదురుదాడి

వివరాలు 2లో..

## ఇల్లందు మున్సిపల్ ఛైర్మన్‌పై అవిశ్వాసం



- తగిన బలం లేకపోవడంతో వీగిన తీర్మానం

2లో..

# అసెంబ్లీలో ఇక జలయుద్ధం

- సిద్ధం అవుతున్న అధికార విపక్షాలు
- కాంగ్రెస్ సవాళ్లపై ఘాటుగానే స్పందించిన బిఆర్ఎస్
- తగు విధంగా సమాధానం ఇస్తామన్న హరీష్



హైదరాబాద్,ఫిబ్రవరి5 : తెలంగాణలో రాజకీయాలు క్రమంగా వెక్కనున్నాయి. అధికార, విపక్షాల మధ్య జల జగడం రాజుకునే అవకాశం ఉంది. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో జలయుద్ధం జరిగేలా ఉంది. సిఎం రేంవత్ రెడ్డి జలదోపిడీపై సవాళ్లు విసిరారు.

మిగతా 3లో..

## ఇలాంటి డ్రామాలతో దేశం అభివృద్ధి చెందదు

ఢిల్లీ క్రైం బ్రాంచ్ నోటీసుపై కేజ్రీవాల్ విసుర్లు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి5 : క్రైమ్ బ్రాంచ్ నోటీసు విషయంలో అరవింద్ కేజ్రీవాల్ బీజేపీని, కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. తన ఇంటి ముందు 5 గంటల పాటు క్రైం బ్రాంచ్ అధికారులు డ్రామా ఆడేలా చేసింది బీజేపీ.. అతీషి ఇంటి ముందు 5 గంటల పాటు డ్రామా సాగిందని కేజ్రీవాల్ తెలిపారు. క్రైం బ్రాంచ్ అధి కారులు తీసుకొచ్చిన నోటీసులో ఎలాంటి ఎఫ్ఐఆర్ ప్రస్తావన లేదని, ఇప్పటికీ నోటీసుకు లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చా మని తెలిపారు. అయితే ఇలాంటి డ్రామాలు దేశ ప్రగతికి దారితీ యవని దుయ్యబట్టారు. ఢిల్లీ పోలీసు అధికారులు రాజకీయ నేతలు ఆడమన్నట్లుగా ఆడుతున్నారని.. మిగతా 3లో..

## ప్రజానాడి




# రిజిస్ట్రేషన్లలో టిఎస్ బదులు టిజి

- మార్గదర్శకాలు రూపొందిస్తున్న రవాణాశాఖ
- పాత నంబర్లు యధావిధిగా ఉంటామంటున్న అధికారులు




హైదరాబాద్,ఫిబ్రవరి5 : తెలంగాణ మంత్రిమండలి సమావేశంలో తెలంగాణకు సంబంధిచి వాహనాల రిజిస్ట్రేషన్ ప్లేట్లలో రాష్ట్రం పేరును టీఎస్‌కు బదులుగా టీజీగా మార్చాలని నిర్ణయించచింది. దీంతో వాహనాల నంబర్ ప్లేట్లపై ఇక నుంచి టీఎస్‌కు బదులుగా టీజీ ఉండనుంది. ఈ మేరకు రవాణా శాఖ గైడ్‌లైన్స్ కూడా సిద్ధం చేస్తోంది. మరో రెండు మూడు రోజుల్లో మార్గదర్శకాలు విడుదల కానున్నాయి. వానదారులపై భారం పడకుండా రవాణా శాఖ చర్యలు తీసుకుంటోంది. కాగా తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే 1.50 కోట్లకు పైగా వాహనాలు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా రోజుకు కొత్తగా 10 వేల నూతన వాహనాల రిజిస్ట్రేషన్స్ జరుగుతున్నాయి. అయితే ఇకపై కొత్తగా రిజిస్ట్రేషన్ మిగతా 3లో..

## పదేళ్ల కెసిఆర్ పాలనలో ప్రాజెక్టులను అప్పగించలే

- రెండు నెలల్లోనే కెఆర్ఎంబికి కృష్ణా ప్రాజెక్టుల అప్పగింత
- సిఎం రేవంత్ భాష మర్యాదకరంగా లేదు
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

వివరాలు 2లో..

## అసెంబ్లీలో బిఆర్ఎస్ నేతల బండారం బయటపెడతాం

- మాజీ సిఎస్ సోమేశ్ బూబాగోతం కూడా వెల్లడిస్తాం
- కమిషన్ల కోసమే కెసిఆర్ కాళేశ్వరం నిర్మాణం
- బిఆర్ఎస్ నేత విమర్శలపై మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి



హైదరాబాద్,ఫిబ్రవరి5 : అసెంబ్లీలో బీఆర్ ఎస్ నేతల బండిరం బయట పడు తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హెచ్చరిం చారు.ధరణి పేరుతో కోట్లు దోచు కున్నా రని.. వారం రోజుల్లో మాజీ సీఎస్ సోమేష్ కుమార్ 5 వేల ఎకరాల భూమి భాగోతం బయటకు వస్తుందని తెలిపారు. కమిషన్ల కోసమే మాజీ సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని మంత్రి కోమటిరెడ్డి వెం కటరెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. సోమ వారం ఆయన మిగతా 3లో..

## బిసి సంక్షేమానికి 20వేల కోట్లు కేటాయించాలి

- డిప్యూటి సింం భట్టి విక్రమార్కకు కవిత లేఖ



హైదరాబాద్,ఫిబ్రవరి5 : బీసీ సంక్షేమం కోసం 2024–25 బడ్జెట్లో రూ.20 వేల కోట్లు కేటాయించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమాకుఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం మంత్రికి ఎమ్మెల్సీ కవిత లేఖ రాశారు. మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ సబ్ ప్లాన్‌కు చట్టబద్ధత కల్పిస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ చేర్చిందని గుర్తు చేశారు. అంతేకాకుండా, బీసీ సంక్షేమానికి రానున్న ఐదేళ్లలో రూ.లక్ష కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చిందని, ఎంబీసీల సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని కూడా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని ప్రస్తావించారు. అలాగే, ప్రతి జిల్లా కేంద్రంలో రూ.50 కోట్ల వ్యయంతో ప్రొఫెసర్ జయశంకర్ బీసీ ఐక్యత భవనాలను నిర్మిస్తామని కాంగ్రెస్ పార్టీ వాగ్దానం చేసిందని తెలిపారు. ఈ నేపథ్యంలో బీసీల సంక్షేమం కోసం ఈ ఆర్థిక సంవత్సరానికి గానూ బడ్జెట్‌లో రూ.20 వేల కోట్లు కేటాయించాలని కోరారు. ఈ నిధుల కేటాయింపు ద్వారా కాంగ్రెస్ ఇచ్చిన హామీని నెరవేర్చినట్లవుతుందని, బీసీలు మరింత అభివృద్ధి చెందడానికి ఈ నిధులు దోహదపడుతాయని అభిప్రాయపడ్డారు. బీసీల అభ్యున్నతి కోసం ప్రభుత్వం పనిచేయాలని, అందుకు బీసీలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని స్పష్టం చేశారు.

## నల్లగొండ మున్సిపల్ చైర్మన్‌గా బుర్రి శ్రీనివాస్ రెడ్డి

నల్గొండ,ఫిబ్రవరి5 : నల్లగొండ మున్సిపల్ చైర్మన్‌గా 32వ వార్డు కౌన్సిలర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ఎన్నికయ్యారు. సోమవారం బుర్రి శ్రీనివాస్ రెడ్డిని చైర్మన్‌గా మెజారిటీ కౌన్సిలర్లు ఎన్నుకున్నారు. కాగా, గత నెల జనవరి 8న బీఆర్ఎస్ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి పై అవిశ్వాసం నెగ్గడంతో చైర్మన్ పీఠాన్ని బీఆర్ఎస్ కోల్పోయింది. మున్సిపల్ చైర్మన్ ఎన్నిక కార్యక్రమానికి రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరయ్యారు.

## ఎయిర్‌క్రాఫ్ట్ క్లీన్ చేస్తుండగా ప్రమాదం

### ఎయిర్‌ఫోర్స్ అధికారి మృతి

హైదరాబాద్,ఫిబ్రవరి5 :హకింపేట్ లోని ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లో ఓ అధికారి మృతి చెందారు. ఎయిర్ క్రాఫ్ట్ క్లీనింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు ఎజెక్షన్ సీట్ తలపై పడినట్లు తెలుస్తోంది. దీంతో తీవ్రంగా గాయపడిన ఎయిర్ ఫోర్స్ అధికారి.. అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. అయితే, ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రమాదం రెండు రోజుల క్రితం అంటే.. ఫిబ్రవరి 3వ తేదీన జరిగిందని అధికారులు వెల్లడించారు. చనిపోయిన ఆఫీసర్.. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన హరి వీర్ చౌదరి గా అధికారులు తెలిపారు. గాంధీ ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం అధికారి భౌతికకాయాన్ని.. ఎయిర్ ఫోర్స్ అధికారులు ఉత్తరప్రదేశ్ కు తరలించినట్లు చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అల్వాల్ పోలీసులు తెలిపారు.

## నేడు తెలంగాణ భవన్‌కు కెసిఆర్

- కృష్ణాబోర్డుకు ప్రాజెక్టుల అప్పగింతంపై సమీక్ష



హైదరాబాద్,ఫిబ్రవరి5 : బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మంగళవారం తెలంగాణ భవన్‌కు రానున్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత తొలిసారిగా కేసీఆర్ తెలంగాణ భవన్‌కు వస్తున్నారు. ఉదయం 11 గంటలకు కృష్ణా పరివాహక ప్రాంతంలో ఉన్న ఉమ్మడి జిల్లాల నేతలతో బీఆర్ఎస్ అధినేత సమావేశం కానున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్, ఖమ్మం, నల్గొండ, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ముఖ్యనేతలు ఈ సమావేశానికి హాజరుకానున్నారు. కృష్ణా బేసిన్‌లో ఉన్న ఉమ్మడి ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడంపై భవిష్యత్ కార్యచరణపై చర్చించనున్నారు. అసెంబ్లీ సమావేశాలు, క్యాబినెట్‌లో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై బీఆర్ఎస్ నేతలు చర్చ జరుపనున్నారు. అలాగే అసెంబ్లీ సమావేశాల తర్వాత నల్గొండ జిల్లాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభకు సంబంధించి రేపటి సమావేశంలో గులాబీ నేతలు చర్చించనున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంపై తొలగుతున్న భ్రమలు

## ఇచ్చిన హామీలు నెరవేర్చలేక చతికిల

- బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో కడియం



యాదాద్రి భువనగిరి,ఫిబ్రవరి5 : కాంగ్రెస్ ప్రభుత్వంపై భ్రమలు తొలగిపోయాయని, హామీలు అమలు చేయలేక చతికల పడుతున్నారని బిఆర్ఎస్ స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నాం. ప్రజల తీర్పే శిరోధార్యమని కడియం శ్రీహరి అన్నారు. సోమవారం యాదగిరిగుట్టలో బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ క్యాడర్‌కు ప్రాధాన్యం ఇవ్వకపోవడం, పార్టీ, ప్రభుత్వానికి సమన్వయం లోపించడం, ఆన్ లైన్ పథకాల వల్లే ఓడిపోవాల్సి వచ్చిందని రివ్యూలో తెలిసిందన్నారు. అలాగే ఎమ్మెల్యేలకే పూర్తి అధికారం ఇవ్వడంతో క్యాడర్‌ను కొందరు ఎమ్మెల్యేలు పట్టించుకోలేకపోవడం వల్లే ఓడినట్లు చెప్పారు. ఓటమితో కుంగిపోవాల్సిన అవసరం లేదు. ఎన్నికల్లో గెలుపు, ఓటమి సహజం అన్నారు. కేసీఆర్ పథకాలు ప్రజల్లో ఇంకా మెదులుతున్నాయి. కాంగ్రెస్ గ్యారంటీలకు ఆశపడి ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేశారన్నారు. ప్రజల్లో ఉన్న భ్రమలు మెల్లమెల్లగా తొలగిపోతున్నాయని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ 420 హామీలను ఇచ్చింది. 420 అంటేనే మోసానికి మారుపేరని గుర్తు చేశారు. తెలంగాణ ఆత్మగౌరవం బీఆర్ఎస్ తోనే సాధ్యమని పేర్కొన్నారు. తెలంగాణ కోసం కొట్లాడే ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని, తెలంగాణకు నష్టం జరిగితే బీఆర్ఎస్ చూస్తూ ఊర్కోదన్నారు. అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు జరిగినా బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

## బూతు పురాణంతో తిట్లు

- సింం రేవంత్‌పై బాల్క సుమన్ విమర్శలు



మంచిర్యాల,ఫిబ్రవరి5 : సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ ఫైర్ అయ్యారు. నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా చెప్పు చూపించారు. కేసీఆర్‌ను లంగా అంటున్న రేవంత్ రెడ్డినే పెద్ద రండగాడు, హౌలే గాడని దూషించారు. రేవంత్ రెడ్డిని చెప్పుతో కొట్టినా తప్పులేదని.. సంస్కారం అడ్డొచ్చి ఆగుతున్నామ న్నారు. సీఎం స్థానంలో ఉన్న వ్యక్తి పదవిని బట్టి, స్థాయిని బట్టి బాల్క సుమన్ మాట్లాడాలన్నారు. రైతుబంధు డబ్బులు అడిగితే కాంగ్రెస్ మంత్రులు రైతులను చెప్పుతో కొడతామంటున్నారన్నారు. రైతు బంధు కోసం గత ప్రభుత్వం విడుదల చేసిన రూ.7,700 కోట్లను మంత్రి పొంగులేటికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్‌కి, కాంగ్రెస్ కంట్రాక్టర్ల జేబుల్లోకి మళ్ళించారని బాల్క సుమన్ ఆరోపించారు.

# పదేళ్ల కెసిఆర్ పాలనలో ప్రాజెక్టులను అప్పగించలే

- రెండు నెలల్లోనే కెఆర్ఎంబికి కృష్ణా ప్రాజెక్టుల అప్పగింత
- సింం రేవంత్ భాష మర్యాదకరంగా లేదు
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



హైదరాబాద్,ఫిబ్రవరి5 : కృష్ణా నదిపై తెలంగాణలో ఉన్న ప్రాజెక్టులను నెల రోజుల్లో కృష్ణా రివర్ బోర్డు మేనేజ్‌మెంట్ కేఆర్ఎంబీకి అప్పగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఢిల్లీలో జరిగిన కేఆర్ఎంబీ రెండో సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ అంశంపై సోమవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఇందుకు సంబంధించిన ఆధారాలు కేఆర్ఎంబీ రెండో మీటింగ్ మినట్స్‌లోనే ఉన్నాయన్నారు. తాము నిలదీశాకే ప్రాజెక్టులపై ఢిల్లీకి లేఖ రాశారన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో కృష్ణాపై ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించలేదని, కేవలం రెండు నెలల పాలనలోనే రేవంత్ సర్కారు ఆ పని చేసిందని విమర్శించారు. తప్పులను కప్పి పుచ్చుకునేందుకే సర్కారు పెద్దలు ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. ఢిల్లీకి ప్రాజెక్టులు అప్పగించి తెలంగాణను అడుక్కునే స్థితికి తీసుకువచ్చారని మండిపడ్డారు. రాజకీయాలు కాదు రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమన్నారు.తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగేలా వ్యవహరించవద్దని విజ్ఞప్తి చేశారు. ఆదివారం మీడియా సమావేశంలో రేవంత్‌రెడ్డి అర్ధ సత్యాలు, అసత్యాలు మితి మీరిన భాష కనిపించాయన్నారు. ఉదయం పద్మ అవార్డుల గ్రహీతల సభలో హుందాగా మాట్లాడాలని చెప్పిన రేవంత్‌రెడ్డి మధ్యాహ్నానికి మాట మార్చారని, నీచమైన భాషతో కేసీఆర్‌ను దూషించారన్నారు. ప్రాజెక్టులు అప్పగించేది లేదని సీఎం అబద్దాలు మాట్లాడుతు న్నారన్నారు. ఇక నుంచి ప్రాజెక్టులపైకి వెళ్లాలంటే సీఆర్పీఎఫ్ అనుమతి తప్పనిసరన్నారు. ప్రాజెక్టుల అప్పగింత వల్ల ఏపీ లాభం జరుగుతుందని పత్రికలో వచ్చినా ఈ ముఖ్యమంత్రి నుంచి ఉలుకు పలుకు లేదని హరీశ్‌రావు మండిపడ్డారు. కృష్ణా ప్రాజెక్టులపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు మాజీ మంత్రి హరీష్ రావు స్పందించారు. సీఎం రేవంత్ నీచమైన పద్దతిలో కేసీఆర్ పై వ్యక్తిగత దూషణలు చేశారని మండి పడ్డారు. రేవంత్ భాష, ధోరణి చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి మీడియా సమావేశంలో వితండవాదం తప్ప మరేమి లేదన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఢిల్లీలో కేఆర్ఎంబీ సమావేశం జరిగిందని.. నెల రోజుల్లోపు 15 అవుట్‌లెట్స్‌ను కేఆర్ఎంబీకి అప్పగిస్తామని మినిట్స్‌లో చెప్పారని హరీష్ రావు అన్నారు. ప్రాజెక్టులు అప్పగించింది నిజం కాకుంటే ఎందుకు ఖండించలేదని హరీష్ ప్రశ్నించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులు అప్పగించేది లేదంటూ రంకెలేస్తోందన్నారు. అబద్దాల పునాదుల మీద ప్రభుత్వాలను నడపడం సరికాదన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు అప్పగించ లేదన్న హరీష్.. అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే రేవంత్ సర్కార్ ప్రాజెక్టులను అప్పగించదన్నారు. ఢిల్లీకి ప్రాజెక్టులు అప్పగించి తెలంగాణను అడుక్కునే స్థాయికి తీసుకువచ్చారని విమర్శలు చేశారు. చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకు కాంగ్రెస్ నేతలు ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమకు రాజకీయాలు ముఖ్యం కాదన్న హరీష్ రావు.. రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమన్నారు. తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగించేలా వ్యవహరించవద్దని సూచించారు. కేఆర్ఎంబీ మీటింగ్‌లో ప్రాజెక్టులు అప్పగించడానికి అంగీకరించారని.. అందుకే వివాదం మొదలైందన్నారు. జనవరి 17న ఢిల్లీలో జరిగిన మీటింగ్‌లో ప్రాజెక్టుల అప్పగింతకు ఆమోదం తెలిపారని అన్నారు. మినిట్స్‌లో అది స్పష్టంగా ఉందని.. అయినా రాష్ట్ర ప్రభుత్వానికి ఉలుకు పలుకు లేదని విమర్శించారు. తాను 19న ప్రెస్‌మీట్ పెట్టి కడిగిన తర్వాత మేలుకున్నారన్నారు. తాము ఒప్పుకోలేదని లేఖ రాశారని చెప్పారు. ఫిబ్రవరి 1న రెండో కేఆర్ఎంబీ మీటింగ్ జరిగిందని.. ఆ మీటింగులో కూడా ప్రాజెక్టులు ఇవ్వడానికి ఒప్పుకున్నట్లు మినిట్స్‌లో ఉందన్నారు. అందులో పవర్ హౌజ్‌ల అప్పగింతకు మాత్రమే అభ్యంతరం చెప్పారని.. నీటి ప్రాజెక్టులపై మాత్రం అభ్యంతరం చెప్పలేదని మండిపడ్డారు. కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు అప్పగించాలని నిర్ణయం తీసుకున్నట్లు రెండు రాష్ట్రాల ఈఎన్సీలు చెప్పారన్నారు. కేసీఆర్ ఉన్నంత వరకు ప్రాజెక్టులు అప్పగించలేదని.. కాంగ్రెస్ వచ్చాకే ప్రాజెక్టులు కేంద్రం చేతిలో పెట్టి అడుక్కునే పరిస్థితి తెచ్చారన్నారు. రేవంత్ రెడ్డి అబద్దాల పునాదుల మీద ప్రభుత్వాన్ని నడపాలని అనుకుంటున్నా రన్నారు. ఇది శాంపిల్ మాత్రమే అని అసెంబ్లీలో పూర్తి వివరాలు చెబుతామన్నారు. పోతిరెడ్డి పాడు నుంచి నీరు తరలిస్తే పదవుల కోసం పెదవులు మూసుకున్నది మేము కాదు. నీ పక్కన ఉన్న ఉత్తమ్ రెడ్డి, కోమటిరెడ్డి పెదవులు మూసుకున్నారు. 610, పులిచింతల, వైఎస్ అన్యాయానికి వ్యతిరేకంగా జూలై 4, 2005న మేము కేబినెట్ నుంచి బయటకు వచ్చాం.. మేము బయటకు వచ్చాక మూడు నెలలకు పోతిరెడ్డి జీఓ వచ్చింది. టీడీపీలో ఉండి రేవంత్ ఆనాడు పెదవులు మూసుకున్నారు. పోతిరెడ్డి పాడుకు వ్యతిరేకంగా పోరాడింది మేము, పీజేఆర్. పోతిరెడ్డిపాడుపై 40 రోజులు అసెంబ్లీనీ స్తంభింపజేసినం మాజీ మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు.

# హామీలు నెరవేర్చని రేవంత్ అసలు రండ

- తెలంగాణ తెచ్చిన వీరుడు కెసిఆర్
- మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఎదురుదాడి



నల్లగొండ,ఫిబ్రవరి5 :హామీలు నెరవేర్చని రేవంత్ అసలు రండ అంటూ మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఎదురుదాడిచేశారు. తెలంగాణ తెచ్చిన వీరుడు కెసిఆర్ అన్నారు. ఉద్యమ నేత కేసీఆర్ పోరాట ఫలితంగానే తెలంగాణ వచ్చిందని మాజీమంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. 14 ఏళ్లు ఉద్యమాలు చేసి పదవులకు రాజీనామాలు చేసి ఆమరణ దీక్ష చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకువచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని మాజీ మంత్రి వేముల అన్నారు. సోమవారం మిర్యాలగూడ నియోజకవర్గంలో జరిగిన ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. వందేళ్లలో జరగని అభివృద్ధి పదేళ్లలోనే కేసీఆర్ చేసి చూపించారు.మొన్న జరిగిన ఎన్నికల్లో కేవలం 1.8శాతం ఓట్లు మాత్రమే తేడాతో కాంగ్రెస్ గెలిచిందన్నారు. అసత్య ప్రచారాలతో ఆ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకుపోకపోవడం వల్ల బీఆర్ఎస్‌కు స్వల్పంగా నష్టం జరిగిందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 50 రోజుల్లోని 14 వేల కోట్ల అప్పులు చేసిన సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు అప్పులు చేశాడో ప్రజలకు వివరించాలన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చలేని రండ రేవంత్ రెడ్డి అని ఆక్షేపించారు. బీఆర్ఎస్ పార్టీని బొంద పెట్టడం నీ గురువు చంద్రబాబు వల్లనే కాలేదు. రేవంత్ రెడ్డి నిన్ను ప్రజలే బొంద పెట్టే రోజులు ముందున్నాయని హెచ్చరించారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగే సంసారం కాదన్నారు. ఇది ఎప్పుడు కూలుతుందో వారికే తెలియదు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మేము కూల్చాలని చూడటం లేదన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన కేసీఆర్‌ను రండ అని అంటున్న రేవంత్ రెడ్డి 420 హామీలు ఇచ్చి అమలు చేయలేని రండవి నువ్వే అని విమర్శించారు. రాబోయే ఎన్నికలకు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పార్టీ నిలబెట్టిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి అని పిలుపునిచ్చారు.

# ఆరు గ్యారెంటీలు అమలు చేసి చూపండి

- కాంగ్రెస్ ప్రభుత్వానికి మాజీ ఎంపి వినోద్ సవాల్



కరీంనగర్,ఫిబ్రవరి5 : కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణకు సాధ్యం కానీ అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని.. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని,ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష హోదా వరమని, ప్రతిపక్షంలో ఉంటే ప్రతి ఒక్కరి సమస్య తెలుసుకుని ప్రభుత్వాన్ని నిలదీసి ప్రజా సమస్యలపై గళమెత్తే వీలుంటుందని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో జరిగిన కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో వినోద్ కుమార్ పాల్గొని ప్రసంగించారు.పదేళ్ల కాలంలో కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ అసత్యాలు ప్రచారం చేసిందని.. ప్రజలను మభ్యపెట్టి మసిపూసి మారెడుకాయ చేసి ఆగం చేసిందన్నారు. 14 ఏళ్ళు సుదీర్ఘ పోరాటం చేసి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని అన్నీ రంగాల్లో అభివృద్ధి చేయడం జరిగిందని పేర్కొన్నారు. గత 2019 పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి చెందిన కూడా కరీంనగర్‌లో ఉంటూ నిత్యం ప్రజాక్షేత్రంలోనే ఉన్నానని వినోద్ కుమార్ గుర్తు చేశారు. బండి సంజయ్ ఎంపీగా గెలిచిన తర్వాత హైదరాబాద్‌కే పరిమితమయ్యాడని.. ఐదేళ్లలో బండి సంజయ్ కొత్తగా ఐదు నిధులు కూడా తేలేదని.. ఈ ఐదేళ్లలో ఎన్ని ఊర్లు తిరిగాడో బండి సంజయ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఓటమి భయంతోనే బండి సంజయ్ లోకల్.. నాన్ లోకల్ ఫీలింగ్ తెస్తున్నాడని? తాను కూడా కరీంనగర్ గడ్డపైనే పుట్టినవాడనని పేర్కొన్నారు. రాజకీయాల్లో లోకల్.. నాల్ లోకల్ అనేది ఉండదని ఎక్కడి నుంచైనా పోటీ చేయొచ్చన్నారు. మరి ప్రధాని నరేంద్రమోదీది గుజరాత్ రాష్ట్రం అయితే ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి నుంచి ఎందుకు పోటీ చేశారని.. బీజేపీలో సుమారు 50 మంది వేర్వేరు ప్రాంతాల్లో పోటీ చేసిన వారే ఉన్నారని తెలిపారు. రాజకీయాల్లో ప్రత్యర్థులుగా ఉండాలి కానీ శత్రువులుగా ఉండొద్దనారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని, బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని వినోద్ కుమార్ పిలుపునిచ్చారు.

## ఖమ్మంలో నలుగురు విదేశీయులు అరెస్ట్

(మొదటిపేజీ తరువాయి)

బెంగళూరు వచ్చాడు. కూలీ పనులు చేసుకుంటూ జీవించేవాడు. స్నేహితుడి ద్వారా ఖమ్మంలో శ్రీనివాసనగర్‌కు చేరి సెంట్రింగ్ పని చేసేవాడు. అయితే ఈ నలుగురు ఇక్కడి మహిళలను వివాహాలు చేసుకున్నారు. నకిలీ నివాస పత్రాలతో ఆ నలుగురు వ్యక్తులు ఆధార్‌కార్డులు, ఓటరు కార్డులు పొందారు. ఖమ్మంలోనే సెంట్రింగ్ పనులు చేసుకుంటూ నివసిస్తున్నారు. ఆపరేషన్ స్మైల్ లో భాగంగా పోలీసులు నగర వ్యాప్తంగా పోలీసులు తనిఖీలు చేపట్టారు. అయితే సెంట్రింగ్ పనులు కోసం పశ్చిమ బెంగాల్ నుంచి బాలకార్మికులను తీసుకొచ్చి పనులు చేయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలోనే బాలకార్మికుల విషయం వెలుగులోకి వచ్చింది. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో అక్రమ చొరబాట్ల విషయం వెలుగులోకి వచ్చాయి.

## పన్ను వాటాల చెల్లింపులో వివక్ష

### అధిర్ రంజన్ వ్యాఖ్యలను తిప్పి కొట్టిన నిర్మల

న్యూఢిల్లీ,ఫిబ్రవరి5 : బీజేపీయేతర రాష్ట్రాలకు రావాల్సిన జీఎస్టీ బకాయిలు, పన్ను వాటాలను చెల్లించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌధరి చేసిన ఆరోపణలను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తోసిపుచ్చారు. లోక్‌సభలో సోమవారం ఆమె మాట్లాడుతూ అధిర్ రంజన్ ఆరోపణలు రాజకీయ కోణంలో ఉన్నాయని తప్పుపట్టారు.రాష్ట్రానికో రకంగా తన ఇష్టానుసారంగా నిబంధనలను మార్చే హక్కు తనకు లేదని, ఇది తమ పార్టీ రాజకీయాలకూ విరుద్ధమని నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. తనకు నిబంధనలను మార్చే బాధ్యత ఉండదని, తాను నిబంధనలను నూరు శాతం అనుసరించాల్సిందేనని పేర్కొన్నారు. పన్నుల వాటా రాష్ట్రాల మధ్య పంపిణీని ఫైనాన్స్ కమిషన్ నిర్దేశిస్తుందని ఆమె వివరించారు. ÷నాన్స్ కమిషన్ సిఫార్సులను తాను అమలు చేయాల్సి ఉంటుందని అన్నారు.

# ఇల్లందు మున్సిపల్ ఛైర్మన్‌పై అవిశ్వాసం

- తగిన బలం లేకపోవడంతో వీగిన తీర్మానం



భద్రాద్రి కొత్తగూడెం,ఫిబ్రవరి5 : ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు పై పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. ఈ మేరకు ఎన్నికల అధికారి కొత్తగూడెం ఆర్డీఓ శిరీష ప్రకటించారు. దీంతో మున్సిపల్ చైర్మన్ గా డివి తిరిగి కొనసాగనున్నారు. మునిసిపల్ చైర్మన్ డివి పై అవిశ్వాసం కోరుతూ కొందరు కౌన్సిలర్లు వినతితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించిన విషయం తెలిసిందే. ఇల్లందు పురపాలక పాలకవర్గంలో చైర్మన్ తో సహా మొత్తం 24 మంది సభ్యులు ఉన్నారు. కౌన్సిల్ లో తగినంత మంది సభ్యులు లేకపోవడంతో అవిశ్వాసం వీగిపోయింది. ఇప్పటికే మున్సిపల్ చైర్మన్ డివి, నలుగురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మరో ఇద్దరు మంత్రులకు ఇల్లందు మున్సిపల్ ప్రత్యేక సమావేశం సవాల్ గా తీసుకున్నారు. మున్సిపల్ చైర్మన్ డివితో సహా బిఆర్ఎస్ నుంచి గెలిచిన 19 మంది సభ్యులకు బిఆర్ఎస్ నాయకురాలు, మాజీ ఎమ్మెల్యే హరిప్రియ విప్ జారీ చేశారు. ప్రత్యేక సమావేశం నేపథ్యంలో ఇల్లందులో 144 సెక్షన్ విధించారు. ఈ క్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావుపై అవిశ్వాసం పెట్టడం జరిగింది. అవిశ్వాసం నెగ్గే మ్యాజిక్ ఫిగర్ లేకపోవడంతో అవిశ్వాసం వీగింది. అవిశ్వాసం వీగినట్లు ప్రిసైడింగ్ అధికారి ఆర్డీవో శిరీష ప్రకటించారు. దీంతో దమ్మాలపాటి తిరిగి చైర్మన్‌గా కొనసాగనున్నారు. కొద్ది రోజుల క్రితం మునిసిపల్ చైర్మన్ దమ్మాలపాటిపై అవిశ్వాసం కోరుతూ కొందరు కౌన్సిలర్లు వినతిపత్రం సమర్పించడంతో జిల్లా కలెక్టర్ అవిశ్వాస తీర్మానానికి ఆదేశాలు జారీ చేశారు. అయితే ఇల్లందు పురపాలకంలో చైర్మన్ సహా 24 మంది కౌన్సిలర్లు ఉన్నారు. వీరిలో కోరం ప్రకారం 17 మంది సభ్యులు హాజరవ్వాలి. ఒక్కరు తగ్గినా అవిశ్వాసం వీగుతుంది. కాగా.. అవిశ్వాస తీర్మాన సమావేశానికి 15 మంది మాత్రమే బీఆర్ఎస్ సభ్యులు ఉండటంతో అవిశ్వాసం వీగిపోయింది. అవిశ్వాస తీర్మానానికి ముందు.. పెద్ద రచ్చే జరిగింది. మున్సిపల్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఆందోళన నిర్వహించారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తమ కౌన్సిలర్లను బలవంతంగా తీసుకెళ్లారంటూ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ ఆందోళనకు దిగారు. అవిశ్వాస తీర్మానం ఓటింగ్ ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించాలన్నారు. అధికార బలంతో తమ పార్టీ కౌన్సిలర్స్‌ని కిడ్నాప్ చేశారని.. అవిశ్వాస పరీక్షకు మరో తేదీని ప్రకటించాలంటూ ఆందోళన నిర్వహించారు. బీఆర్ఎస్ కౌన్సిలర్స్ 15 మంది ఉండటంతో అధికారులు ఆ పార్టీకి అరగంట సమయం ఇచ్చారు. అయినా కూడా వారు రాలేదు. దీంతో అవిశ్వాసం వీగిపోయింది. భద్రాద్రి కొత్తగూడెం జల్లా ఇల్లందుమున్సిపల్ ఆఫీస్ వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం కోసం పాలకవర్గం ప్రత్యేకంగా సమావేశమైంది. చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరారావుపై ప్రవేశపెట్టిన అవిశ్వాసానికి అనుకూలంగా ఓటు వేయడానికి 17 మంది కౌన్సిలర్లు అక్కడికి చేరుకున్నారు. మరో ఇద్దరు కౌన్సిలర్లు మద్దతు తెలిపితే అవిశ్వాసం వీగిపోనుంది. ఈ నేపథ్యంలో కౌన్సిలర్ నాగేశ్వరరావును కాంగ్రెస్ ఎమ్మెల్యే కోరం కనకయ్య బలవంతంగా తీసుకెళ్లగా, సీపీఐ కౌన్సిలర్‌ను ఆ పార్టీ నాయులు తమవెంట తీసుకెళ్లారు. మున్సిపల్ కార్యాలయానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యాకర్తలు భారీగా చేరుకోవడంతో అక్కడ తీవ్ర ఉద్రక్తత ఏర్పడింది.అయితే హైకోర్టు ఆదేశాలను లెక్కచేయకుండా పోలీసులు ఓవరాక్షన్ చేస్తున్నారని నేతలు మండిపడుతున్నారు. అధికారిక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు 144 సెక్షన్ వర్తించినట్లు పోలీసులు ప్రవర్తిస్తుండటంపై బీఆర్ఎస్ కార్యకర్తలు ÷ర్ అయ్యారు. సీపీఐ, కాంగ్రెస్ కౌన్సిలర్లను తీసుకెళ్తుంగా అడ్డుకోవడంతో.. రెచ్చిపోయిన హస్తం పార్టీ కార్యకర్తలు ఎంపీడీవో కార్యాలయంపై దాడి చేశారు. అద్దాలను ధ్వంసం చేశారు. ఇరు వర్గాలను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీచార్జ్ చేశారు.

# వేములవాడలో పెరిగిన రద్దీ

- సోమవారం కావడంతో భక్తుల రాక



వేములవాడ,ఫిబ్రవరి5 : వేములవాడ రాజన్న ఆలయానికి సోమవారం భక్తులు పోటెత్తారు. స్వామివారి దర్శనానికి క్యూలైన్లో భక్తులు బారులు తీరారు. భక్తుల రద్దీ దృష్ట్యా గర్భాలయంలో భక్తులచే నిర్వహించే ఆర్జిత సేవలను ఆలయ అధికారులు రద్దు చేసి.. లఘు దర్శనానికి అనుమతిచ్చారు. స్వామివారి దర్శనానికి సుమారు ఐదు గంటల సమయం పడుతోంది. ఆదివారమే వేములవాడ చేరుకున్న భక్తులు సోమవారం ఉదయాన్నే ఆలయ కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించారు. ధర్మగుండంలో స్నానం ఆచరించి ప్రత్యేక క్యూలెన్?ద్వారా స్వామివార్లను దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. కాగా మేడారం జాతర దగ్గర పడడంతో భక్తుల రద్దీ పెరిగింది. గుడి చెరువు మైదానం భక్తుల వాహనాలతో నిండిపోయింది. మేడారం వెళ్లే ముందు భక్తులు ఇక్కడికి రావడం ఆనవాయితీ కావడంతో రద్దీ పెరిగింది. భక్తులకు ఇబ్బంది కలగకుండా ఆలయ అధికారులు చర్యలు తీసుకున్నారు.

# తెలంగాణవాదుల్లో సానుకూలత

- జయ జయహే రాష్ట్రగీతంగా మార్చడంపై హర్షాతిరేకాలు
- జాతి అస్తిత్వం కోసమే అంటూ రేవంత్ ట్వీట్



హైదరాబాద్,ఫిబ్రవరి5 : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంచలన నిర్ణయాలు తీసుకుంటూ వార్తల్లో నిలుస్తోంది. తెలంగాణ ఉద్యమకారులు, మేధావుఉల కూడా ప్రభుత్వ నిర్ణయాలపై సానుకూలంగా స్పందిస్తున్నారు. కేబినెట్ సమావేశంలో రేవంత్ సర్కార్ తీసుకున్న నిర్ణయాలు ప్రస్తుతం రాష్ట్రంలో హాట్‌టాపిక్‌గా నిలిచాయి. 'జయ జయహే తెలంగాణ' గీతాన్ని రాష్ట్ర అధికారిక గీతంగా ప్రకటించడం.. అలాగే వాహన రిజిస్ట్రేన్లలో ఇక నుంచి టీఎస్ బదులు టీజీగా మారుస్తూ మంత్రి వర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. తెలంగాణలో కాంగ్రెస్ హయాంలో మారుతున్న విధా నాలు, కేబినెట్‌లో తీసుకున్న సంచలన నిర్ణయాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఒక జాతి అస్థిత్వానికి చిరునామా ఆ జాతి భాష, సాంస్కృతిక వారసత్వమే. ఆ వారసత్వాన్ని సమున్నతంగా నిలబెట్టాలన్న సదుద్దేశంతో ముందుకు వెళ్తున్నాం. 'జయ జయహే తెలంగాణ' గీతాన్ని రాష్ట్ర అధికారిక గీతంగా ప్రకటిం చాం. సగటు తెలంగాణ ఆడబిడ్డ రూపురేఖలే తెలంగాణ తల్లి విగ్రహానికి ప్రతిరూపంగా తెలం గాణ తల్లిని రూపొందిస్తాం. రాచరికపోకడలు లేని చిహ్నమే రాష్ట్ర అధికారిక చిహ్నం రూపొం దిస్తాం. వాహన రిజిస్ట్రేషన్లలో టీఎస్ బదులు ఉద్యమ సమయంలో ప్రజలు నినదించిన టీజీ అక్షరాలు ఉంటాయి. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకే మా నిర్ణయాలు. ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ రాష్ట్ర కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నాం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు.

# బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం

**మంచిర్యాల,ఫిబ్రవరి5 :** బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై కాంగ్రెస్ నేతలు ఫైర్ అయ్యారు. సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లా చెన్నూర్ లోని అంబేద్కర్ చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మకు చెప్పుల దండ వేసి ఊరేగించారు. అనంతరం బాల్క దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. సోమవారం మంచిర్యాలలో బీఆర్ఎస్‌కార్యకర్తల సమావేశంలో బాల్క సుమన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుంపు మేస్త్రి అంటూ రేవంత్ రెడ్డిని చెప్పుతో కొడతా అంటూ వేదికపై చెప్పు ఎత్తి చూపారు. దీంతో ఆగ్రహానికి గురైన కాంగ్రెస్ నేతలు దిష్టి బొమ్మ నిరసన తెలిపారు.

# మైనర్లను ఎన్నికల ప్రచారంలో వాడితే చర్యలు

### రాజకయీ పార్టీలకు ఇసి కఠిన హెచ్చరిక

న్యూఢిల్లీ,ఫిబ్రవరి5 : కేంద్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటన జారీ చేసింది. పొలిటికల్ పార్టీలకు ఈసీ వార్నింగ్ ఇచ్చింది. మైనర్ బాలురు,బాలికలతో ఎన్నికల ప్రచారం చేసే రాజకీయ పార్టీలు గానీ,వాటి తరఫున పోటీ చేసే అభ్యర్థులపై గానీ కఠిన చర్యలను తీసుకుంటామని తెలిపింది. ర్యాలీలు,బహిరంగ సభలు, రోడ్ షో, ఇంటింటికీ తిరగడం, తమకు అనుకూలంగా నినాదాలు చేయడం,పోస్టర్లు,పాంప్లెట్లనుపంచడం.వంటి ప్రచారాలు లేదా దానికి సంబంధించిన కార్యక్రమాల్లో చిన్న పిల్లలను దూరంగా ఉంచాలని సూచించింది. తమ ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో భాగంగా అభ్యర్థులు పిల్లలను ఎత్తుకోవడం, తమ వాహనాల్లో తిప్పడాన్ని కూడా నిషేధించినట్లు ఈసీ తెలిపింది. బాల కార్మికుల నిషేధ సవరణ చట్టం 2016 కిందికి.. ఆయా చర్యలన్నీ శిక్షార్హమైనవనివివరించింది.దీన్నిపర్యవేక్షించాల్సినబాధ్యతను జిల్లా ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ ఆఫీసర్లకుఅప్పగించింది.దీన్నిఉల్లంఘించినఅధికారులపై క్రమశిక్షణ చర్యలను తీసుకుంటామని తెలిపింది. ఈ మేరకు ఈసీ జాయింట్ డైరెక్టర్ అనూజ్ చందక్ ఉత్తర్వులు జారీ చేశారు.

# అసెంబ్లీలో ఇక జలయుద్ధం

**(మొదటిపేజీ తరువాయి)**



చర్చకు సిద్ధం అని ప్రకటించారు. ఇందుకుమాజీమంత్రి హరీష్‌రావు కూడా సై అన్నారు. అసెంబ్లీలో కడిగి పారేస్తామని హెచ్చరించారు. మొత్తంమీద ఈ అంశం రానున్న అసెంబ్లీలో వాడీవేడీ చర్చలకు, వాగ్వాదాలకు దారితీసే అవకాశం ఉంది. ఈ క్రమంలో కృష్ణా జలాలపై సై అంటే సై అంటున్నాయి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు. ప్రాజెక్టుల అప్పగింత, నీళ్ల కేటాయింపులపై అసెంబ్లీ వేదికగా బిగ్ ఫైట్‌కు సిద్ధం అయ్యాయి. ఈ రకంగా వచ్చే అసెంబ్లీ వేదికగా తెలంగాణలో మరోసారి జలయుద్ధానికి సిద్ధం అయ్యాయి అధికార, విపక్షాలు. కృష్ణా జలాలపై కాంగ్రెస్-బీఆర్ఎస్ మధ్య వార్ ఆఫ్ వర్డ్స్ జరిగాయి. కేంద్రంతో లాలూచీ పడి ప్రాజెక్టులు అప్పగించారని బీఆర్ఎస్ విమర్శిస్తే.. అందుకు బీజం వేసిందే మీరంటూ.. స్వయంగా సీఎం రేవంతే కౌంటర్ ఇచ్చారు. 60 ఏళ్లలో జరగని అన్యాయం.. తెలంగాణకు పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో జరిగిందన్నారు. కేసీఆర్ హయాంలోనే.. ఏపీలో కొత్త ప్రాజెక్టులు వచ్చాయన్నారు సీఎం రేవంత్. పోతిరెడ్డిపాడు, మచ్చుమర్రి.. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ లాంటివి కడుతుంటే కేసీఆర్ ఏం చేశారని ప్రశ్నించారు. కృష్ణా నీళ్లు శ్రీశైలం చేరకముందే.. తోడుకుపోయేలా ఏపీ సీఎం జగన్ ఎత్తులు వేస్తే.. ఇంటికి పిలిచి పంచభక్ష పరమాన్నాలతో భోజనాలు పెట్టారన్నారు రేవంత్. కేసీఆర్ ఇంట్లోనే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ జీవో తయారైందని ఆరోపించారు. ప్రాజెక్టుల అప్పగింతకు, 299 టీఎంసీల వాటాకు కేసీఆర్ అంగీకరించారని.. వీటిపై అసెంబ్లీ వేదికగా చర్చిద్దామని సవాల్ విసిరారు. రేవంత్ సవాల్‌కు స్పందించిన హరీష్‌రావు.. అసెంబ్లీలో దిమ్మతిరిగే సమాధానం ఇస్తామన్నారు. చర్చకు తాము సిద్ధమని.. కాంగ్రెస్ బండారం అసెంబ్లీలోనే బయట పెడతామన్నారు హరీష్. మామ అల్లుళ్లు కలిసి తెలంగాణకు అన్యాయం చేశారని కేసీఆర్, హరీష్‌రావుపై రేవంత్ విమర్శలు చేస్తే.. తెలంగాణకు అన్యాయం చేసే బిల్లు పెట్టిందే.. మీ మామ అంటూ హరీష్ కౌంటర్ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల ముందు కృష్ణా జలాల వివాదం తెలంగాణలోని అధికార-విపక్షాల అస్త్రంగా మారింది. తప్పు మీదంటే మీదని ఇప్పటికే మాటల తూటాలు పేలుతున్నాయి. అసెంబ్లీలోనే తేల్చుకుందాం అంటూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు సవాళ్లు చేసుకున్నాయి. ఈ నెల 8 నుంచి జరిగే బ్జడెట్ సమావేశాల్లో.. కృష్ణా నీళ్లపై హాట్ హాట్ డిస్కషన్ జరిగే అవకాశం ఉంది.మరోవైపు కృష్ణా ప్రాజెక్టుల వివాదం, సీఎం రేవంత్ వ్యాఖ్యలపై కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ కీలక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించారంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. కృష్ణా నదీ జలాలపై రేవంత్ సర్కార్ అనుసరిస్తున్న వైఖరిని కేసీఆర్, బీఆర్ఎస్ ముఖ్య నేతలు తప్పుబట్టారు. అలాగే తెలంగాణ కేబినెట్ తీసుకున్న పలు నిర్ణయాలను ఖండించారు.

# విద్యార్థినుల ఆత్మహత్యపై అనుమానాలు

- మృతదేహాలపై గాయాల మరకలు
- హాస్టల్ ఎదుట బంజదువుల ఆందోళన
- వార్డెన్ సహా పలువురి అరెస్ట్



భువనగిరి,ఫిబ్రవరి5 : భువనగిరి జిల్లా కేంద్రంలోని హాస్టల్ వసతి గృహంలో ఇద్దరు విద్యార్థినుల భవ్య (15), వైష్ణవి (15)ల ఆత్మహత్యపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మృతదేహాలపై గాయాలు, పంటిగాట్లు ఉన్నట్లు ఇరువురి బాలికల కుటుంబ సభ్యులు తెలిపారు. బాలికల హాస్టల్ లోకి వచ్చిన కొందరు ఆటో డ్రైవర్లు బాలికలతో అసభ్యంగా ప్రవర్తించినట్లు తమకు తెలిసిందని వారు ఆరోపిస్తున్నారు. తమ పిల్లలను హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. సూసైడ్ నోట్ పైనా వారు అనుమానాలు వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలంటూ హాస్టల్ ఎదుట ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా.. పోలీసులు అక్కడకు వెళ్లి ఆందోళనకారులకు సద్దిచెప్పారు. మరోవైపు, ఈ కేసులో వార్డెన్ శైలజతో పాటు వంట మనుషులు, పీఈటీ, ట్యూషన్ టీచర్, ఓ ఆటో డ్రైవర్ పై పోలీసులు కేసు నమోదు చేసి వారిని విచారిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో శనివారం రాత్రి ఇద్దరు పదో తరగతి విద్యార్థినులు హాస్టల్ గదిలో ఫ్యానుకు ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. హైదరాబాద్ లోని హబ్సిగూడకు చెందిన భవ్య (15), వైష్ణవి (15) హాస్టల్ లో ఉంటూ పట్టణంలోని రెడ్డివాడ బాలికోన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నారు. రోజూ మాదిరిగానే శనివారం స్కూలుకు వెళ్లిన విద్యార్థినులు సాయంత్రం హాస్టల్ కు వచ్చారు. తర్వాత వసతి గృహంలో నిర్వహించే ట్యూషన్ కు హాజరు కాలేదు. టీచర్ పిలిచినా.. తాము రాత్రి భోజనం చేసి వస్తామని చెప్పి గదిలోనే ఉండిపోయారు. భోజనానికి కూడా రాకపోవడంతో ఓ విద్యార్థిని వారి గది వద్దకు వెళ్లి చూడగా.. ఇద్దరు విద్యార్థినులు రెండు ఫ్యాన్లకు ఉరి వేసుకుని కనిపించారు. ఈ విషయాన్ని సిబ్బందికి తెలియజేయగా.. వారు వెంటనే అంబులెన్సును రప్పించి ఇద్దరినీ జిల్లా కేంద్రా సుపత్రికి తరలించారు. విద్యార్థినులను పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. సంఘటనా స్థలంలో ఓ సూసైడ్ నోట్ స్వాధీనం చేసుకున్నారు. స్నేహితులైన ఇద్దరు బాలికలు తమను వేధింపులకు గురి చేశారంటూ కొందరు 7వ తరగతి విద్యార్థినులు పీఈటీకి ఫిర్యాదు చేశారు. ఆమె వసతి గృహం శైలజకు సమాచారం ఇవ్వగా.. ఆమె ఇద్దరినీ పిలిచి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ విషయాన్ని బాలికల తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. దీంతో తమపై ఫిర్యాదు చేశారనే మనస్తాపంతో, అవమానంగా భావించిన ఇద్దరు బాలికలు ఆత్మహత్యకు పాల్పడ్డారని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. ఘటనా స్థలంలో పోలీసులకు ఓ సూసైడ్ నోట్ లభ్యమైంది. 'మేము వెళ్లిపోతున్నం దుకు అందరూ మమ్మల్ని క్షమించండి. మేం తప్పు చేయకపోయినా అందరూ మమ్మల్ని మాటలు అంటుంటే వాటిని తీసుకోలేకపోతున్నాం. మమ్మల్ని శైలజ మేడం తప్ప ఎవ్వరూ నమ్మడం లేదు. మా బాధ ఎవరికీ చెప్పుకోలేక ఇలా వెళ్లిపోతున్నాం. మా ఇద్దరినీ ఒకే చోట సమాధి చెయ్యండి.' అని సూసైడ్ నోట్ లో రాసి ఉంది. అయితే, తమ పిల్లలది ఆత్మహత్య కాదని.. హత్య అని విచారించి తమకు న్యాయం చేయాలని విద్యార్థినుల తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు.

# ఫ్లోర్ లీడర్ ఎంపికలో బిజెపి మల్లగుల్లాలు

### రెండు నెలలు దాటినా కొలిక్కిరాని నేత ఎంపిక





హైదరాబాద్,ఫిబ్రవరి5 : త్వరలోనే అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం ఖారారయ్యింది. అయినా బిజెపి తన ఫ్లోర్ లీడర్ ఎవరో తేల్చుకోలేక పోతున్నది. కొత్త ప్రభుత్వం కొలువుదీరి దాదాపు రెండు నెలలు కావొస్తోంది. బీజేపీ ఇంతవరకు ఎలోర్ లీడర్ ఎవరన్నది ప్రకటించలేదు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 8 స్థానాల్లో విజయం సాధించింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి నలుగురు, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి ముగ్గురు బీజేపీ ఎమ్మెల్యేలున్నారు. హైదరాబాద్ పరిధిలోని గోషామహల్ నుంచి రాజాసింగ్ విజయం సాధించారు. వీరిలో నిర్మల్ నుంచి గెలిచిన మహేశ్వర్ రెడ్డి, గోషామహల్ నుంచి విజయం సాధించిన రాజాసింగ్ గతంలో ఎమ్మెల్యేలుగా పనిచేసిన అనుభవం ఉంది. గత అసెంబ్లీ సెషన్ లో నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి బీజేపీ తరఫున ఎక్కువ సేపు మాట్లాడారు. దీంతో ఆయనకు బీజేఎల్పీ లీడర్ పదవిని కట్టబెడతారని ప్రచారం జరిగింది. ఆదిలాబాద్ కు చెందిన పాయల్ శంకర్ కు గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం లేదు. అయితే పార్టీ కోసం అంకిత భావంతో పనిచేశారనే చర్చ ఉంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం ఉంది. అయితే ఏలేటి మహేశ్వర్ రెడ్డికి గానీ, పాయల్ శంకర్ కు గానీ దక్కే అవకాశం ఉందనే ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో బీసీ అంశం కొత్తగా తెరపైకి వచ్చింది. గెలిచిన ఎమ్మెల్యేల్లో ఇద్దరు మాత్రమే బీసీలు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ బీసీ సామాజికవర్గానికి చెందిన వారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే బీసీని సీఎం చేస్తామని సూర్యాపేటలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో కేంద్ర మంత్రి అమిత్ షా ప్రకటించారు. ఆ సమయంలో దీనిపై విస్తృతంగా చర్చ జరిగింది. బీజేపీ నేతలు మిగతా పార్టీలకు సవాలు విసిరారు. దమ్ముంటే బీసీని సీఎం చేస్తామని ప్రకటించాలన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ 8 చోట్ల విజయం సాధించడంతో ఎలోర్ లీడర్ ఎవరన్న చర్చ మొదలైంది. ఎన్నికల ఫలితాలు వెలువడి దాదాపు రెండు నెలలు పూర్తయింది. ఈ నెల 8 నుంచి బ్జడెట్ సమావేశాలు ప్రారంభం కాబోతున్నాయి. ఈ తరుణంలో పార్టీ తరఫున గళం వినిపించేందుకు ఎ÷-లోర్ లీడర్ అవసరం. అన్ని పార్టీలు ఎ÷-లోర్ లీడర్లను ప్రకటించినా.. బీజేపీ మాత్రం ఎవరో చెప్పలేదు. రెండు మూడు రోజుల్లో ఫ్లోర్ లీడర్ ను ÷నైల్ చేస్తారని తెలుస్తోంది. రాజకీయ అనుభవం ఉన్న ఏలేటి మహేశ్వర్ రెడ్డికి ఇస్తే.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి సామాజిక వర్గానికే కట్టబెట్టినట్లవుతుందనే చర్చ ఉంది. బీసీకి ఇవ్వాలని భావిస్తే పాయల్ శంకర్, రాజాసింగ్ రేసులో ఉంటారు. వారిలో రాజాసింగ్ కు ఎమ్మెల్యేగా అనుభవం ఉన్నా.. తెలుగు భాష మీద పట్టులేకపోవడం, అసెంబ్లీ రూల్స్ పై పూర్తి స్థాయి అవగాహన లేకపోవడం, స్థానిక అంశాలపై గణాంకాలతో సుదీర్ఘంగా ప్రసంగించలేరనేవి ప్రతిబంధకాలుగా మారనున్నాయి. దీనికి తోడు రాజధానిలో మూడో పవర్ పాయింట్ వస్తుందనే గుబులు కమలం పెద్దలకు పట్టుకుందని సమాచారం. దీంతో ఆయనకు చెక్ పెడతారనే ప్రచారం ఉంది.

# రిజిస్ట్రేషన్లలో టిఎస్ బదులు టిజి

**(మొదటిపేజీ తరువాయి)**

చేసుకునే వాహనాల నంబర్ ప్లేట్లపై మాత్రమే టీజీగా మార్చే యోచనలో అధికారులు ఉన్నారు. దీంతో ప్రస్తుతం టీఎస్‌గా ఉన్న నెంబర్ ప్లేట్లు కొనసాగనున్నాయి. అలాగే విభజన అనంతరం ఇంకా ఏపీ నెంబర్ ప్లేట్లతోనే 30 లక్షల వాహనాలు కొనసాగుతున్నాయి. అయితే ఇప్పటికే ఉన్న నెంబర్లు ప్లేట్లు అన్నీ మార్చుకోవాలా అన్న చర్చ నడుస్తుంది.ఇప్పటి వరకు ఉన్న అనధికారిక సమాచారం మేరకు టీఎస్ నెంబర్ ప్లేట్లను మార్చుకోవాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం జీవో ఇచ్చిన తర్వాత.. అప్పటి నుంచి కొత్తగా రిజిస్ట్రేషన్ అయ్యే వాహనాలకు టీజీ కేటాయిస్తారు. ఏపీ పోయి.. టీఎస్ వచ్చిన తర్వాత రిజిస్ట్రేషన్ అయిన వాహనాల నెంబర్లను మార్చు కోవాల్సిన అవసరం లేదు. అవి యధావిధిగా కొనసాగుతాయి. కొత్తగా వచ్చిన వాహనాలకు మాత్రమే టీజీ కేటాయిస్తారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇదే పద్ధతి కొనసాగింది. అప్పటి వరకు ఉన్న ఏపీ రిజిస్ట్రేషన్లు యధావిధిగా కొనసాగాయి. ఇప్పుడు కూడా అంతే అంటున్నారు కొందరు అధికారులు. ప్రభుత్వం జీవో వచ్చిన తర్వాత నుంచి రిజిస్ట్రేషన్ అయ్యే వాహనాలకు మాత్రమే టీజీ ఉంటుంది. అలా కాకుండా తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత టీఎస్ పేరుతో ఉన్న వాహనాల నెంబర్లు ప్లేట్లు మార్చాలి పెద్ద తలనొప్పిగా మారుతుందని.. కొన్ని లక్షల వాహనాలు ఉంటాయని.. అవన్నీ మార్చాలంటే కష్టం అంటున్నారు. ప్రస్తుతానికి అయితే టీఎస్ నెంబర్ ప్లేట్లను టీజీగా మార్చుకోవాల్సిన అవసరం లేదనేది కొందరు అధికారుల మాట.. బయట ప్రచారం జరుగుతున్నట్లు టీఎస్ నెంబర్ ప్లేట్లను టీజీ మార్చుకోవాల్సిన అవసరం లేదు.. మార్చుకోవాల్సిన అవసరం ఏదైనా ఉంది అంటే.. అప్పుడు అధికారికంగా ప్రకటిస్తారని.. అప్పటి వరకు వాహనదారులు ఎవరూ తమ నెంబర్ ప్లేట్లను టీజీగా మార్చుకోవద్దని సూచిస్తున్నారు అధికారులు.

# అసెంబ్లీలో బిఆర్ఎస్ నేతల బండారం బయటపెడతాం

**(మొదటిపేజీ తరువాయి)**

మీడియాతో మాట్లాడుతూ... దక్షిణ తెలంగాణను నట్టేట ముంచి.. ప్రస్తుతం ఇక్కడ తాగునీరు లేకుండా కేసీఆర్ చేశారని మండిపడ్డారు. కుర్చీ వేసుకుని ఎస్ఎల్ బీసీ సొరంగం పూర్తి చేస్తామని చెప్పిన కేసీఆర్ ఏనాడూ ఆ ప్రాజెక్టును పట్టించు కోలేదని చెప్పారు. కాళేశ్వరం కంటే ఏడాది ముందు మొదలు పెట్టిన డిండి ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కమీషన్ల కోసం కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కుంగి పోయిందన్నారు. ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డితో కుమ్మక్కై దక్షిణ తెలంగాణను సీఎం కేసీఆర్ నాశనం చేశారని ధ్వజమెత్తారు. అసెంబ్లీ తర్వాత నల్గొండలో మీటింగ్ పెడితే ప్రజల్లో కేసీఆర్‌పై ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతోందన్నారు. నల్గొండకు కేసీఆర్ వస్తే ప్రజలు తిరగబడి తరిమి తరిమి కొడతారని హెచ్చరించారు. బస్సులో వస్తే రోడ్లపై ఆపి కొడతారని.. మిలిట్రీను తెచ్చుకున్నా సరే.. కేసీఆర్‌కు ప్రజల చేతిలో పరభావం తప్పదని వార్నింగ్ ఇచ్చారు. నల్గొండ, ఖమ్మం, మహబూబ్ నగర్ ప్రజలకు చేసిన మోసాలకు కేసీఆర్, హరీష్ రావు బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. నల్గొండ జిల్లాకు కేసీఆర్ చేసింది మామూలు మోసం కాదని..జిల్లాకు జరిగిన అన్యాయం తలచుకుంటేనే తన రక్తం మరిగిపోతోందన్నారు. ఒక్కో ఎమ్మెల్యేను 50, 60 వేల ఓట్లతో ఓడించినా బుద్ధి రాలేదా..? అని ప్రశ్నించారు. చీఫ్ ఇంజనీర్ అయిన కేసీఆర్ ప్రాజెక్టులు ఆగం చేశారని ఆరోపించారు. కృష్ణా ప్రాజెక్టులు కేఆర్ఎంబీకి అప్పగించిందే బీఆర్ఎస్, కేసీఆర్ అని విమర్శించారు. బీఆర్ఎస్ అంటేనే బొందల పార్టీ అని ఎద్దేవా చేశారు. నల్గొండ, భువనగిరి రెండు పార్లమెంట్ స్థానాల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్ రాదన్నారు. మూట ముల్లె రెడీ చేసుకుని దుబాయ్ వెళ్లేందుకు కేసీఆర్ స్పెషల్ ÷÷-లట్ రెడీ చేసుకున్నారని సెటైర్లు వేశారు. తెలంగాణలో నీటి ప్రాజెక్టుల విషయంలో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటలయుద్ధం నడుస్తోంది. కేఆర్ఎంబీకు కాంగ్రెస్ ప్రాజెక్టులను అప్పగించిందని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. కేసీఆర్ నీటి ప్రాజెక్టుల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేశారని ఆదివారం నాడు సీఎం రేవంత్ రెడ్డి సమావేశంలో నిప్పులు చెరిగారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వమే ఏపీకు మేలు జరిగేలా చేసిందని రేవంత్ రెడ్డి విమర్శించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు గులాబీ పార్టీ నేతలు ప్రతి ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వచ్చేఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమికి 400 సీట్లు

**(మొదటిపేజీ తరువాయి)**

కాంగ్రెస్ ఎదగనీయలేదని, పార్లమెంటును, విపక్షాన్ని, దేశాన్ని పతనావస్థకి తీసుకెళ్లారని అన్నారు. దేశానికి బలమైన విపక్షం అవసరమన్నారు. కాంగ్రెస్ పార్టీ పరిస్థితిని చూడండి. ఖర్గే సభ నుంచి వెళ్లిపోయారు. గులాం నబీ ఆజాద్ పార్టీని వదలి వెళ్లారఅని సూటిగా విమర్శించారు. ప్రతిపక్ష కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మహిళలు, యువత, పేదలు, రైతులపైనే దేశాభివృద్ధి ఆధారపడి ఉంది. మైనారిటీల పేరిట ఎంతకాలం రాజకీయాలు చేస్తారు. ఎన్నికలను ఎలా ఎదుర్కోవాలో తెలియని స్థితిలో విపక్షాలు ఉన్నాయి. వారి తీరుపై దేశ ప్రజలు తీవ్ర నిరాశతో ఉన్నారు. దేశంలో ఒక మంచి విపక్షం ఉండాల్సిన అవసరం ఉంది. కానీ, ఆ పాత్రను పోషించడంలో కాంగ్రెస్ విఫలమైంది. వారసత్వమే కాంగ్రెస్ దుకాణం మూసివేతకు కారణమవుతోంది. దానికి మల్లికార్జున ఖర్గే, ఆజాద్ బాధితులయ్యారు అని విమర్శించారు. రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు, హోం మంత్రి అమిత్‌షాకు సొంత పార్టీలేమీ లేవని వ్యాఖ్యానించారు. భారతీయుల శక్తి సామర్థ్యాలపై కాంగ్రెస్‌కు ఎప్పుడూ నమ్మకం లేదని ప్రధాని ఆరోపించారు. ప్రధానిగా నెహ్రూ తన తొలి ప్రసంగంలోనే విదేశీయులతో పోలుస్తూ భారతీయులకు నైపుణ్యం లేదన్నారు. అప్పుడే ఆయన మన శక్తిపై విశ్వాసం వ్యక్తం చేయలేదు. నెమ్మదిగా, సోమరుల్లా పని చేస్తారని అన్నారు. ఇందిరాగాంధీ కూడా నెహ్రూ కంటే తక్కువేమీ కాదు. మనకి ఆత్మన్యూనత ఎక్కువని ఆమె చిన్నచూపు చూశారు. వారిద్దరికీ భారతీయుల శక్తిపై నమ్మకం ఉండేది కాదు. భాజపా అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 11వ స్థానంలో ఉన్న దేశాన్ని, 5వ స్థానానికి తీసుకొచ్చాం. నేను మూడోసారి ప్రధాని అయ్యాక దేశాన్ని మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుస్తా. మేం సాధించిన అభివృద్ధి సాధించాలంటే కాంగ్రెస్‌కు వందేళ్లు పడుతుంది. మూడో దఫాలో మేం వికసిత్ భారత్ లక్ష్యాల కోసం పని చేస్తాం అని మోదీ అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి 400 సీట్లు తథ్యమని మోదీ ధీమా వ్యక్తం చేశారు. కేవలం భాజపాకే 370కి పైగా సీట్లు వస్తాయన్నారు. మూడో విడత పాలనను వెయ్యేళ్ల పాటు గుర్తుంచుకునేలా పాలిస్తామన్నారు. ఇండియా కూటమి అలైన్‌మెంట్ దెబ్బతిందని ఎద్దేవా చేశారు. అందులో ఒకరిపై ఒకరికి విశ్వాసం లేదన్నారు. అలాంటప్పుడు ఆయా పార్టీలను దేశ ప్రజలు ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. దేశంలో యువతకు ఉపాధి అవకాశాలు భాజపా ప్రభుత్వం ఏర్పాటైన తర్వాతే ఎక్కువయ్యాయని గుర్తు చేశారు.

# దేశం అభివృద్ధి చెందదు

ఇది వారికెంతో అవమానకరమన్నారు.ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, మంత్రి అతిషికి ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో.. బీజేపీపై ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) తీవ్ర విమర్శలు గుప్పించింది. ఆప్ ఎమ్మెల్యేలను బీజేపీ ప్రలోభాలకు గురిచేస్తోందన్న ఆరోపణలపై శనివారం కేజ్రీవాల్‌కు నోటీసులు జారీ చేసింది ఢిల్లీ క్రైం బ్రాంచ్ పోలీసులు.. నిన్న ఆప్ మంత్రి అతిషీ నివాసానికి వెళ్లి నోటీసులు అందజేశారు.గోవాలో ప్రభుత్వాన్ని బద్దలు కొట్టి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. మహారాష్ట్రలో ఎన్సీపీ, శివసేనలను రెండు ముక్కలు చేశారు. కర్ణాటకలో ప్రభుత్వాన్ని పడగొట్టారు. రాజస్థాన్‌లో ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ప్రయత్నించారు. ఇప్పుడు తమ ఎమ్మెల్యేలను సంప్రదించారని కేజ్రీవాల్ అన్నారు. తమ ఎమ్మెల్యేలకు బీజేపీ రూ. 25-25 కోట్లు ఆఫర్ చేసిందని ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, అతిషి ఆరోపించారు.

# పోటీ పరీక్షల్లో అక్రమాలకు పాల్పడితే కఠిన శిక్షలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి5 : పోటీ పరీక్షల్లో అక్రమాలపై కేంద్రం కొరడా ఝుళిపించింది. అక్రమాలకు పాల్పడినట్లు రుజువైతే కఠిన శిక్షలు పడేలా కొత్త చట్టాన్ని పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. నిరుద్యోగుల బలహీనతలను కొందరు ఆసరాగా చేసుకుని మాఫీయాలు రెచ్చిపోతుంటాయి. అక్రమార్గాల్లో విద్యార్థులను తప్పుదోవపట్టిస్తుంటాయి. ఇంకొందరైతే ఒకరి స్థానంలో మరొకరితో పరీక్ష రాయించి గట్టెక్కిస్తుంటారు. ఇలా రకరకాలుగా పోటీ పరీక్షల్లో అక్రమంగా ఉద్యోగాలు సంపాదిస్తుంటారు. అర్హులు కాకుండా అనర్హులు ఉద్యోగాలు సంపాదిస్తుంటారు. ఏళ్ల తరబడి కోచింగ్‌లు తీసుకుంటూ.. ఉద్యోగమే లక్ష్యంగా చదువుకున్న వాళ్లు మాత్రం అన్యాయానికి గురవుతుంటారు. వీటిన్నంటిని దృష్టిలో పెట్టుకుని కేంద్ర సర్కార్ సరికొత్త నిర్ణయం తీసుకుంది. పోటీ పరీక్షల్లో అక్రమాలకు పాల్పడే వారికి కఠిన శిక్షలు విధించేలా పార్లమెంట్‌లో బిల్లు తీసుకుంది. ఈ మేరకు కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ ఈ బిల్లును ప్రవేశపెట్టారు. అక్రమార్కులను అడ్డుకునేందుకు వీలుగా పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) బిల్లును లోక్‌సభ లో కేంద్రం ప్రవేశపెట్టింది. నేరం గనుక రుజువైతే గరిష్ఠంగా పదేళ్ల జైలు శిక్ష, రూ. కోటి వరకు జరిమానా విధించనుంది. ఈ బిల్లుతో ముఠాలు, మాఫియాపై కేంద్రం ఉక్కుపాదం మోపనుంది. అలాంటి వారితో చేతులు కలిపే ప్రభుత్వ అధికారులను కూడా కఠినంగా శిక్షించనున్నారు. గుజరాత్, బిహార్, రాజస్థాన్, హర్యానా వంటి రాష్ట్రాల్లో ప్రశ్నాపత్రాల లీకేజీల కారణంగా పలు పోటీ పరీక్షలు వాయిదా పడ్డాయి. దీంతో కేంద్రం ఈ చట్టాన్ని పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. యువతకు భరోసా ఇచ్చేందుకే ఈ బిల్లు తీసుకొచ్చామని.. విద్యార్థుల లక్ష్యంగా ఈ బిల్లు తీసుకురాలేదని కేంద్రమంత్రి స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేసిన ప్రసంగంలో ఈ బిల్లు గురించి ప్రస్తావించారు. పరీక్షల్లో అవకతవకల విషయంలో యువత ఆందోళన ప్రభుత్వానికి తెలుసని, ఈ సమస్యపై కఠినంగా వ్యవహరించేందుకు ఒక కొత్త చట్టాన్ని రూపొందించాలని నిర్ణయించిందని వెల్లడించారు.

# రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తున్న నేతలు !

మరోమారు ఎన్నికలకు వెళుతున్నాం. ఐదేళ్లకోసారి ఎన్నికలు జరుగుతున్నాయి. కొత్త పాలకులు వస్తున్నారు. కానీ పాలనలో మాత్రం మార్పు కానరావడం లేదు. యధారాజా ..తథా ప్రజా అన్నచందంగా కేంద్రం బాటలోనే రాష్ట్రాలు నడుస్తున్నాయి. ఎంత వెనకేసుకుందామా అన్నదే అందిర లక్ష్యం అయ్యింది. రాజ్యాంగ స్ఫూర్తికి విగాతం కలిగేలా పాలకులు వ్యవహరిస్తున్నారు. ఇలా ఎన్నిసార్లు ఎన్నికలు వచ్చినా పాలకుల్లో చిత్తశుద్ధి లేని కారణంగా ప్రజల జీవన విధానంలో మార్పులు రావడం లేదు. నిరుద్యోం తీరడం లేదు. నిజానికి భారత రాజ్యాంగం ఈ దేశ ప్రజలందరినీ సమస్కంధులుగా, సమాన వాటాదారులుగా ప్రకటించింది. అయినప్పటికీ ఇంకా ఇన్ని కోట్లమంది ప్రజలు నిస్సహాయులుగా నిరుపేదలుగా మిగిలి పోవడానికి కారణం ఏమిటి? ఇది రాజ్యాంగం లోపమా.. లేక నాయకుల లోపమా అన్నది చర్చించాలి. భారత రాజ్యాంగాన్ని మార్చాలన్న ప్రతిపాదనలపై రాజకీయా పార్టీల నేతలు చర్చించాలి. ఎక్కడ వైఫల్యం చెందుతున్నామో గుర్తించాలి. రాజ్యాంగ ఇంతకాలం కేవలం రాజకీయనాయకుల అవసరాలను మాత్రమే తీర్చింది. పెత్తందారీలకు మాత్రమే మేలు చేసింది. బడాబాబులను మరింత పెద్దవారుగా ఎదగడానికి దోహదపడింది. సామాన్యులు సామాన్యులగానే ఉండి పోయారు. విద్య,ఉద్యోగం,వైద్యం వంటి వాటిల్లో ఖచ్చితమైన హామీని పొందలేకపోయారు. ఇవన్నీ చర్చించాల్సిన సమయం ఇప్పుడు వచ్చింది. రాజ్యంగం లో ఉన్న అంశాలను చర్చించాలి. ఎక్కడ మనం విఫలం అయ్యామో చర్చించాలి. కారకులు ఎవరో తేల్చాలి. రాజ్యాంగం అంటూ మార్చాల్సి వస్తే రాజకీయ నాయకుల పెత్తనం లేకుండా ఉండేలా చూసుకోవాలి. రాజ్యాంగం అంటే శిలాశాసనంగా ఉండాలి. దానిని కాదని పక్కకు తొలగితే ఉరివేసే విధంగా శిక్షలు ఉండాలి. భయం ఉంటే తప్ప ప్రజలకు న్యాయం జరగదు. నిజానికి రాజ్యాంగాన్ని ప్రజలకు అనుగుణంగా మార్చాల్సిన అవసరంపై చర్చచేయాలి. కేవలం కొన్ని చట్టాలను మార్చడం వల్ల లాభం లేదు. రాజకీయ నాయకుల అభీష్టం మేరకు కాకుండా ప్రజల ఆలోచనలకు అనుగుణంగా, సమాజాంలో అసవరాలకు అనుగుణంగా..మారిన ప్రపంచగతికి అనుగుణంగా మన రాజ్యాంగంలో మార్పులపై చర్చించాల్సి ఉంది. ఒకే వ్యక్తి జీవిత పర్యంతం పదవులను పట్టుకుని వేలాడే పద్ధతి పోవాలి. రిజర్వేషన్లు ఒకే కుటుంబంలో జీవితాంతం అనుభవించే దశ పోవాలి. 130 కోట్ల మందికి అనుగుణంగా రాజ్యాంగం మారాలి. అంతరికీ సమాన ఫలాలు దక్కేలా చట్టాలు ఉండాలి. రిజర్వేషన్ల ఫలాలు అన్ని కుటుంబాలకు వరుసగా అందాలంటే ఒక్కో కుటుంబానికి గరిష్టంగా రెండు పర్యాయాలు మాత్రమే దక్కాలి. రాజకీయంగా కూడా రిజర్వేషన్లు రావాలి. సర్పంచ్ మొదలు ఎంపిలు, ఎమ్మెల్యేల వరకు ఒక వ్యక్తి రెండు పర్యాయాలకు మించి పదవిలో ఉండకుండా.. అమెరికా తరహాలో రిజర్వేషన్లు ఉండాలి. అప్పుడు ప్రజలకు మరిన్ని అవకాశాలు వస్తాయి. మేధావుల సమక్షంలో ప్రజల అభీష్టం మేరకు మార్పులు,చేర్పులపై క్షేత్రస్థాయిలో చర్చించాలి. ప్రజల నుంచి సూచనలు స్వీకరించాలి. ప్రస్తు రాజ్యాంగం మూలాలను విడవకుండా పటిష్ట రాజ్యాంగాన్ని పునర్ రచించుకునేందుకు సిద్ధపడాలి. అలా చేయడం ద్వారా ప్రజలకు రాజ్యాంగ రక్షణ దక్కగలదు. నిరంతరా యంగా రాజకీయ నేతలు పదవులు పట్టుకుని వేలాడడం వల్లనే రాజ్యాంగం అపహాస్యం అవుతోంది. పేదలకు రక్షణ కల్పించలేకపోతున్నది. రాజకీయ నాయకులు తమకు అనుకూలంగా పాలన చేస్తున్నారు. తాము చెప్పిందే రాజ్యాంగం అన్నరీతిలో సాగుతున్నారు. అందరికీ సమాన స్థాయిలో నాణ్యమైన విద్య, వైద్యం, ఉద్యోగ,ఉపాధి అవకాశాలను అందివ్వలేకపోవడం వల్ల రాజ్యాంగం అపహాస్యం అవుతోంది. ఇది రాజకీయ నాయకుల కురుచ బుద్ధి వల్ల, స్వార్థం వల్ల, అధికార యావ వల్ల అని తేలింది.అందుకు కారణం రాజకీయాలే అని విద్యావేత్తలు, ఆర్థిక నిపుణులు, సామాజిక శాస్త్రవేత్తలు ఇప్పుడు ఆందోళన చెబుతున్నారు. స్వాతంత్ర్య స్ఫూర్తి కొరవడింది. అంబేద్కర్ పేరు చెప్పి విగ్రహాలు పెట్టి ఆ మహానుభావుడి స్ఫూర్తికి తూట్లు పొడుస్తున్నారు. దరికంపై విజయం సాధించ గలిగే చర్యలు జరగడంలేదు. నిర్ణయాలు ఉండడం లేదు. ప్రజలందరికీ నాణ్యమైన విద్యను అందించలేని జాతీయ విద్యావిధానం అవసరమా అన్నది చర్చించాలి. ఉద్యోగాలు కల్పించలేని చదువులు అవసరమా అన్నది చర్చించాలి. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన దగ్గర్నుంచీ లెక్కలేసుకుంటే ప్రజలకన్నా వ్యాపారులు, కార్పోరేట్లు, రాజకీయ నేతలే బాగు పడ్డారు. వారికోసం ప్రజల జీవితాలను పణంగా పెడుతూ వస్తున్నారు. ఓట్లను కొల్లగొట్టి అధికారం చెలాయిస్తున్నారు. నీతి వాక్యాలు ప్రవచిస్తున్న రాజకీయ నాయకులు అంతా ఇందుకు అతీతం కాదు. రాజ్యాంగం పటిష్టంగా ఉండి..రాజకీయ నాయకుల పెత్తనం లేకుంటే ఇలా అనర్థాలు జరిగేవా అన్నది ప్రజలు ఆలోచన చేయాలి. పాలకులు అంటే పన్నులు వేయడం..తాము అనుకున్న పనులు చేసుకోవడం... దర్జాగా ఎసి గదుల్లో సుఖాలు అనుభవించడం.. ప్రత్యేక విమానాల్లో విహారాలు చేయడం వంటివన్నీ ప్రజల జీవితాలను పణంగా పెట్టి చేయాల్సిన ఆగత్యం ఉందా అన్నది ఆలోచనచేయాలి. గత కొన్నేళ్లు పార్లమెంట్ సమావేశాలు సరిగా సాగడం లేదు. ధరల పెరుగుదల, నిరుద్యోగం,మద్దతు ధరలు,రైతుల సమస్యలు, కరోనా సమస్యల గురించి చర్చ చేయాల్సి ఉన్నా చేయడం లేదు. మన రాజ్యాంగం పటిష్టంగా ఉన్నా వీటిపై చర్చ జరగక పోవడానికి గల కారాణాలు ఏమిటన్నది ముందు చర్చించాలి. అంటే రాజకీయపెత్తనమే దీనికి కారణమని అర్థం అవుతోంది. ఇలా జరగడం అసవరమా అన్నది ముందుగా ఆలోచన చేయాలి. ఇందుకు గల కారాణాలను చర్చించడంలో తప్పులేదు.

# ఉద్యోగుల సమస్యలపై లోపించిన చిత్తశుద్ధి

### అన్ని వర్గాల ఉద్యోగులతోనూ జగన్ కయ్యం




అమరావతి,ఫిబ్రవరి5 : మొన్నటి వరకు అమరావతి రైతుల సమస్యలు..వారి ఆందోళనలు.. తరవాత అంతకుమించి అన్న రీతిలో ఇప్పుడు ఉద్యోగుల ఆందోళనలు ఎపిని కుదిపేస్తున్నాయి. దీనికంతటి కీ టిడిపి కారణమని వైసిపి తప్పించుకోవడంఅలవాటుచేసుకుంది. టిడిపి రెచ్చగొడితేనే ఆందోళన చేస్తున్నారని అమరావతి రైతులను నిందించారు. ఇప్పుడు ఉద్యోగుల విషయంలోనూ అదే చేస్తున్నారు. అలాగని వారు ఊరుకోవడం లేదు. ఆందోళన చేసి..బలప్రదర్శనచేసి ఏం చేస్తారని ఎదురుదాడి చేస్తున్నారు. నిజానికి ప్రభుత్వ ఉద్యోగులపై ప్రజల్లో వ్యతిరేకత ఉంటుంది. వివిధ పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చేవారిని ఉద్యోగులు వేధించడం పరిపాటే. ఈ కారణంగా వారిపై ప్రజల్లో సదభిప్రాయం ఉండదు. అంతమాత్రాన వారికి వ్యతిరేకంగా ప్రజలను రెచ్చగొట్ట వచ్చు అనుకుంటే పొరపాటే కాగలదు. వారు కూడా ప్రజల్లో భాగమే అని అంటూనే వారి సమస్యలపై సమగ్రచర్చకు అవకాశం ఇవ్వండ లేదు. ఉద్యోగులతో పెట్టుకున్న ప్రభుత్వాలు ఆ తర్వాత తగిన మూల్యం చెల్లించుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి.చంద్రబాబు, ఉద్యోగులను మంచి చేసుకోవడం కోసం అవసరానికి మించి మెతకవైఖరి ప్రదర్శించారు. అయినా 2019 ఎన్నికల్లో ఉద్యోగుల్లో అత్యధికులు ఆయనకు వ్యతిరేకంగా పనిచేశారు. అయితే ఇందుకు జగగన్ పూర్తి భిన్నం ఆయన కటువుగా ఉండడడానికి, ఫ్యూడ లిస్టుగా ఉండడానికి ఇష్టపడతారు. ధిక్కార స్వరాన్ని జగన్ సహించరు. అందుకే ఉద్యోగుల విషయంలో కొంత కఠినంగా ఉండాల్సిందేనని జగన్‌రెడ్డి భావిస్తున్నట్టు ఉన్నారు. ఉద్యోగులకు ఎంత చేసినా సంతృప్తి చెందరని గతానుభవాలను దృష్టిలో పెట్టుకుని తగ్గాల్సిన అవసరం లేదని ప్రభుత్వం పట్టుదలగా ఉన్నట్టు అనిపిస్తోంది. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వివిధ వర్గాలను భయపెట్టి పాలించడానికి అలవాటుపడిన జగన్‌రెడ్డి ఉద్యోగుల విషయంలో కూడా అదే ఆలోచన చేస్తున్నట్టున్నారు. మంత్రులు, సలహాదారులు కూడా కొంచెం బెదిరింపు ధోరణినే అవలంబిస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకోకుండా ఉద్యోగులు మొండిగా వ్యవహరించడం ఏమిటని ప్రభుత్వం మండిపడుతోంది. అంగన్ వాడీలు సహా ఎవరు సమ్మె చేసినా పెద్దగా పట్టించుకోవడం లేదు. ఉద్యోగులు కూడా తెగేదాకాలాగకుండాసంయమనం పాటించడం మేలు.

# మోడీ ఛరిష్మాకు సవాల్‌గా ఎన్నికలు

### పలు రాష్ట్రాల్లో మళ్లీ విజయంపై వ్యూహాలు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి5 : రాబోయే పార్లమెంట్ ఎన్నికలు ఒక రాజకీయ పార్టీగా బిజెపి భవిష్యత్‌కు కీలకం కానున్నాయి. అంతేగగాకుండా మోడీ ఛరిష్మాకు కూడా పరీక్ష అవుతుంది. భవిష్యత్ రాజకీయ మార్పులకు కారణభూతం కానుంది. అందుకే ఈ ఎన్నికలను బిజెపి ప్రతిష్టాత్మకంగా తీసుకుని పోరాడుతోంది. ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న ఇప్పటికన్నా ఎక్కువ సీట్లు తెచ్చుకోవడం ఆ పార్టీకి అత్యవసరం. ముఖ్యంగా దేశంలోకెల్లా జనాభాలో, నియోజకవర్గాలలో పెద్ద రాష్ట్రమైన ఉత్తర ప్రదేశ్ ఫలితాలు నిర్ణయాత్మకం కానున్నాయి. ఎటువంటి ప్రతికూల ఫలితాలు వెలువడినా ప్రధాని నరేంద్ర మోడీ పట్ల ప్రజాదరణ తగ్గిపో తుందనే సంకేతం వెలువడటం ఖాయం. 24 లోక్‌సభ ఎన్నికలపై అధికార, విపక్షాలు పట్టుదలగా పోరాడే అవకాశం ఉంది. మోడీ పాలనపై ఈ ఎన్నికలు ప్రభావం చూపే అవకాశం ఉంది. రాష్ట్రాల్లో బిజెపిలో అంతర్గతంగా కుమ్ములాటలు తీవ్ర స్థాయిలో ఉన్నాయి. వాటి ఫలితంగా పొరపాటున కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా జాతీయ స్థాయిలో బిజెపికి ఇక దెబ్బపడనుంది. ఇండియా కూటమిలో లుకలుకలతో మరింతగా కాంగ్రెస్ దృష్టి సారించే అవకాశం ఉంది. ఈ ఎన్నికలు కీలకం కావడంతోనే గత ఆరు నెలలుగా ప్రధాని మోడీ ఎన్నికల ప్రచారం వ్యూహంతోనే ఆయా రాష్ట్రాల్లో వివిధ అభివృద్ధి ప్రాజెక్టల పేరుతో పర్యటనలు చేస్తున్నారు. రాజకీయంగా ఈ ఎన్నికలు మరో రెండు అంశాలపై ప్రభావితం చేయనున్నాయి. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మినహా బిజెపికి ప్రజాకర్షణ గల బలమైన నాయకులు మరే రాష్ట్రంలో లేరు. సొంత బలంపై తమ అభ్యర్థులను గెలిపించుకోవడం బిజెపికి చాలా కీలకం కానున్నది. అప్పట్లో మిత్రపక్షంగా ఉన్న శివసేన ఇప్పుడు ప్రత్యర్థి శిబిరంలో ఉంది. చీలిపోయింది కూడా. దీంతో మహారాష్ట్రలో అధికారంలో ఉన్నా...అక్కడ ఎలాంటి ప్రభావం చూపుతుందన్నది చర్చగా ఉంది. మరో పెద్ద రాష్ట్రమైన తమిళనాడులో మిత్రపక్షం అన్నాడిఎంకె అధికారాన్ని కోల్పోయి, డిఎంకె మంచి ఆధిక్యతతో ఉంది. చివరకు కేంద్రంలో ఎవ్వరు అధికారంలో ఉంటే వారికి మద్దతు ఇస్తూ వస్తున్న ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ సహితం ఇప్పుడు స్వతంత్ర వైఖరి అవలంబించించే అవకాశాలు కనిపిస్తున్నాయి. గోవాలో మనోహర్ పారికర్ మరణం తర్వాత బిజెపికి బలమైన నాయకత్వం లేకుండా పోయింది. పంజాబ్‌లో ఎప్పుడూ బిజెపి బలమైన రాజకీయ పక్షం కాదు. సుదీర్ఘ కాలం అకాలీదళ్ తో పొత్తు ఉండడంతో పట్టణ ప్రాంతాలలో కొన్ని సీట్లు గెల్చుకొంటూ వస్తున్నది. ముఖ్యంగా ఉత్తరాఖండ్, మణిపూర్, గోవా, పంజాబ్ లలో కాంగ్రెస్ ఏమాత్రం కోలుకున్నా జాతీయ స్థాయిలో బిజెపి వ్యతిరేక కూటమికి నాయకత్వం వహించే అవకాశం కలిగిస్తుంది. తద్వారా బిజెపికి పెద్ద సవాల్ విసరగల సామర్థ్యాన్ని ఆ పార్టీ పెంచుకొనే అవకాశం ఉంది.

# బిజెపి మరోసారి గెలుపొందితే దేశానికి పెద్ద విపత్తే

- దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది
- బీజేపీని ఓడించేందుకు సన్నద్ధం కావాలి
- సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా



న్యూఢిల్లీ,ఫిబ్రవరి5 : లోక్ ఎన్నిల్లో బిజెపి మరోసారి గెలుపొందితే దేశానికి పెద్ద విపత్తేనని, ఈ విపత్తు నుండి దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా అన్నారు. లోక్ ఎన్నికలు అత్యంత కీలకమని, ప్రజాస్వామ్య, లౌకిక శక్తులు సాధ్యమైనంత త్వరగా సీట్ల సర్దుబాటు ప్రక్రియను పూర్తి చేసుకుని, బీజేపీని ఓడించేందుకు సన్నద్ధం కావాలని సూచించారు. తమిళనాడులో డిఎంకెతో సిపిఐ సంప్రదింపులు మొదలు పెట్టిందని, దేశ వ్యాప్తంగా సిపిఐ 'సముచిత స్థానాల్లో పోటీ చేస్తుందని వెల్లడించారు. హైదరాబాద్ లోని మగ్ధూం భవన్ మూడు రోజుల పాటు జరిగిన సిపిఐ జాతీయ సమితి సమావేశాలు ఆదివారంతో ముగిశాయి. ఈ సమావేశంలో చర్చించిన అంశాలు, తీర్మానాలు తదితర అంశాలను సిపిఐ జాతీయ కార్యదర్శులు రామక్రుష్ణ పండా, డాక్టర్ కె.నారాయణ, సయ్యద్ అజీజ్ లోక్ పక్ష నేత బినాయ్ విశ్వం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుతో కలిసి రాజా మీడియా సమావేశంలో వెల్లడించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించడం, ఆ ప్రభుత్వ పాలసీలను విమర్శించడం ప్రతిపక్ష హక్కు అని, కానీ మోడీ, బీజేపీలకు ప్రతిపక్షమే ఉండకూడదని భావిస్తోందని ఇటువంటి నియంతృత్వ , ఫాసిస్టు బీజేపీని లోక్ సభ ఎన్నికల్లో గద్దె దించాలని పిలుపునిచ్చారు. రానున్న లోక్ ఎన్నికలకు తాము సన్నద్ధమవుతున్నామని, ఇందులో భాగంగా మణిపూర్ టూ మహారాష్ట్ర, తమిళనాడు టు బీహార్, స్థానిక రాష్ట్ర నాయకత్వానికి సీట్ల సర్దుబాటు ప్రక్రియను సాధ్యమైంత త్వరగా పూర్తి చేయాని సూచించినట్టు వివరించారు. ఇండియా కూమిటి కామన్ ఎన్నికల మ్యానిఫెస్టో ను రూపొందిస్తామని, అదే సమయంలో తమ పార్టీ తరపున మ్యానిఫెస్టోను రూపొందించేందుకు ప్రత్యేక మ్యానిఫెస్టో కమిటీన ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. నిరుద్యోగం, నిత్యావసర ధరలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీ తారామన్ ప్రవేశపెట్టి ఓట్ ఆన్ అకౌంట్ తీవ్ర అసంతృప్తికి గురిచేసిందన్నారు. అయోధ్యలో రామాలయ అంశాన్ని బీజేపీ దూకుడాగా ప్రచారం చేస్తోందన్నారు. బాబ్రీ మసీదు కూల్చివేతలో నేరస్తునిగా ఉన్న అద్వానీకి భారతరత్న ఇచ్చారన్నారు.కేంద్ర కార్మిక సంఘాలు, కిసాన్ సంయుక్త మోర్చా ఆధ్వర్యంలో ఈనెల 16న చేపట్టనున్న సమ్మెకు సిపిఐ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా ఇవ్వాలని, విశ్వవిద్యాలయాల్లో డి రిజర్వేషన్స్ ఇవ్వాలని, తీర్మానం చేసినట్టు రాజా వివరించారు. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలతో ఇండియా కూటమి నేతలు ఒక గుణపాఠం కావాలని డి. రాజా అన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో సక్రమంగా సీట్ల సర్దుబాటు జరగలేదని ఆయన ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో సిపిఐ అవగాహన కుదిరిందని గుర్తు చేశారు. కూటమిలో భాగంగా కాంగ్రెస్ ఇతర పార్టీ పట్ల పరస్పర విశ్వాసం ఉండాలని, అవగాహన ఉండాలని సూచించారు.ఇండియా కూటమిని మోసం చేసిన బీహార్ సీఎం నితీష్ కుమార్ ఆ రాష్ట్ర ప్రజలు తగిన గుణ పాఠంచెబుతారని డి. రాజా అన్నారు. ప్రజాస్వామ్య, లౌకిక, వామపక్ష మొదటి సమావేశంలో బీజేపీకి హఠావో, దేశ్ బచావో అని నినాదం చేసిన నితీష్ కుమార్, ఇండియా కూటమి నుండి తిరిగి ఎన్ కూటమిలోకి వెళ్లారని మండిపడ్డారు. దీనికి నితీష్ సమాధానం చెప్పాల్సి ఉంటుందన్నారు. ప్రతిపక్ష నేతలపై కేంద్ర దర్యాప్తు సంస్థలను కేంద్ర ప్రభుత్వం ఒక పావుగా ఉపయోగిస్తోందని విమర్శించారు. రాజ్ ఆర్ భవన్ పనిచేస్తున్నాయని, గవర్నర్ వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం తమ రాజకీయ అవసరాలకు వాడుకుంటున్నారని రాజా దుయ్యబట్టారు. ఈ సందర్భంగా బినయ్ విశ్వం మాట్లాడుతూ.. పార్లమెంట్ వామపక్ష పార్టీ సభ్యుల సంఖ్య తక్కువ ఉన్నప్పటికీ లెఫ్ట్ పోరాట పటిమ బీజేపీకి తెలుసని, అందుకే గత పార్లమెంట్ సమావేశంలో సిపిఐ నుండి ఇద్దరు, సిపిఐ(ఎం) నుండి ఇద్దరు సభ్యులను సస్పెండ్ చేశారన్నారు. ప్రజలకు శత్రువుగా మారిన బీజేపీకి వ్యతిరేకంగా పోరాటం చేసేందుకు ప్రజాస్వామ్య, లౌకిక, వామపక్ష' శక్తులు ముందుకు రావాలని కోరారు. డాక్టర్ కె. నారాయణ మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా అనేక నియోజకర్గాలు ఉన్నప్పటికీ రాహుల్ ప్రభుత్వం ప్రాతినిధ్యం వహించే కేరళలోలో పోటీచేయడం ఏమిటని ప్రశ్నించారు. బీజేపీని ఓడించేందుకు దేశ వ్యాప్తంగా ఇండియా కూటమి పనిచేస్తున్న నేపథ్యంలో కేరళలో రాహుల్ పోటీ చేయడం ఆరోగ్య వాతావరణం కాదని సూచించారు. ఒక ముద్దాయికి భారతరత్న ఇచ్చారని ఎల్.కె.అద్వానీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు సిపిఐ జాతీయ సమితి సమావేశాలు ఆదివారంతో ముగిశాయి. ఈనెల 2న హైదరాబాద్ మగ్ధూంభవన్ ప్రారంభమైన సమావేశాలు మూడు రోజుల పాటు కొనసాగాయి. ఈ సమావేశంలో తాజా రాజకీయ పరిణామాలు, జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులు, లోక్ ఎన్నికలపై చర్చించారు. ఈ సమావేశంలో కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త్ కిసాన్ మోర్చా ఈనెల16న చేపట్టనున్న దేశ వ్యాప్త సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదాను కల్పించాలని, చిన్న,మధ్య తరహా కౌలు రైతులను గ్రామ సభల ద్వారా జిల్లా గ్రామీణ, జీవనోపాధిగా గుర్తించాలని, డి.రిజర్వేషన్ మార్గదర్శకాలపై తీర్మానం చేశారు.రానున్న లోక్ ఎన్నికల నేపథ్యంలో సిపిఐ జాతీయ సమితి 'ఎన్నికల మ్యానిఫెస్టో'కమిటీని ఏర్పాటు చేసింది. సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు అమర్ కౌర్, డాక్టర్ బి.కె.కంగో, నాగేంద్రనాథ్ ఓజా, జాతీయ కార్యవర్గ సభ్యులు అనీరాజా, రాజ్యసభ సభ్యులు పి.సందోష్ కుమార్ లను కమిటీ సభ్యులుగా నియమించారు.

# త్వరలోనే జ్ఞానవాపి పై నిజానిజాలు బయటకు వస్తాయి

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్,ఫిబ్రవరి5 : త్వరలోనే జ్ఞానవాపి పై నిజానిజాలు బయటకు వస్తాయని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. దేశంలోనే తొలి ఎపిగ్రఫీ మ్యూజియంకు కిషన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. తొలి ఎపిగ్రఫీ మ్యూజియం.. సాలార్జంగ్ మ్యూజియంలో ఏర్పాటు చేసినందుకు ఆనందం వ్యక్తం చేశారు.ఈ ఎపిగ్రఫీ మ్యూజియంలో ప్రాచీన శాసనాల ప్రదర్శన, వాటిపై అధ్యయనం చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో దేశంలో మొదటి ఎపిగ్రఫీ మ్యూజియాన్ని హైదరాబాద్ లో ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. ఇవాళ భూమి పూజ చేసుకున్నామన్నారు. శిలా శాసనాలను కాపాడుకోవలసిన అవసరం ఉందన్నారు. దేశంపై అనేక మంది దండయాత్రలు చేయడం వల్ల గత చరిత్ర శిలా శాసనాలు కనుమరుగయ్యాయన్నారు. శిలా శాసనాలపై రకరకాల లిపి ఉంటుంది, అది వారి జీవన విధానానికి అద్దంపడుతోందని అన్నారు. శాసనాలు దేశ చరిత్రకు వెన్నెముక లాంటిదన్నారు. శాసనాలను కాపాడాల్సిన బాధ్యత, భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని తెలిపారు. రకరకాల లిపిల రూపంలో శాసనాలు కనిపిస్తున్నాయన్నారు. శిలా శాసనాలపై లిఖించిన లిపిని డీ కోడ్ చేసే అధ్యయన సిస్టం ఈ మ్యూజియంలో ఉంటుందన్నారు. గతంలో ఇట్లాంటి మ్యూజియం పెట్టుకునేందుకు భూమి కోసం కెసిఆర్ కు అనేక సార్లు లేఖలు రాశాను, జవాబు రాలేదన్నారు. ఏపి గ్రఫీ మ్యూజియా ఏర్పాటుకు ప్రధాని కృషి ఉంది.. ప్రధానికి ప్రత్యేక దున్యవాదాలు తెలిపారు. ప్రపంచ స్థాయిలో ఈ మ్యూజియాన్ని తీర్చిదిద్దబోతున్నామన్నారు. శిలా శాసనాలపై ఉన్న లిపిలను డిజిటలైజ్ చేసి, అందరికీ అర్థమయ్యేలా వారి వారి మాతృ భాషల్లోకి మార్చేందుకు కృషి చేస్తామన్నారు. జ్ఞానావాపిలో అనేక శాసనాలు ఉన్నాయని, జ్ఞానవాపిలో లో ఉన్న చరిత్రను ప్రజల ముందుకు తెచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఎపిగ్రఫీ డిపార్ట్మెంట్ కృషితో గ్నానవాపిలో ఉన్న ఆధారాలను రీసెర్చ్ చేసి కోర్టు ముందు ఉంచారన్నారు. కోర్టు చాలా తక్కువ సమయం ఇచ్చిందని, త్వరలోనే జ్ఞానవ్యాపి పై నిజ నిజాలు బయటకు వస్తాయన్నారు. గత చరిత్ర అంతా శిలాశాసనాల మీదే ఉండేదని, భావితరాల కోసం శిలా శాసనాల చరిత్ర కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనేక దండయాత్రల వల్ల దేశంలో శిలా శాసనాలు ధ్వంసం అయ్యాయని, దేశ సంస్కృతి, సంప్రదాయాలను ఎప్పుడు మరువకూడదన్నారు. సాలార్జంగ్ మ్యూజియం రూపు రేఖలు మార్చామన్నారు. అంతర్జాతీయ స్థాయిలో శాలర్జంగ్ మ్యూజియాన్ని అభివృద్ధి చేశామన్నారు. ఆధునిక టెక్నాలజీతో ఇంకా మెరుగ్గా మ్యూజియాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ ఎపిగ్రఫి మ్యూజియం రీసెర్చ్ చేసే విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మోడీ ప్రధాని అయిన తరువాతే దేశంలో మ్యూజియంలు ఆధునిక టెక్నాలజీ తో అభివృద్ధి చెందాయన్నారు. మన దేశ చరిత్రను, శిలా శాసనాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సైన్స్ మ్యూజియాన్ని హైదరాబాద్ కు తెచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నానని తెలిపారు. శుబాష్ చంద్ర బోస్ త్యాగం మరువలేనిదన్నారు. బోస్ జీవిత చరిత్ర ఆధారంగా మ్యూజియాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రపంచంలో అతిపెద్ద మ్యూజియం డిల్లీ రాష్ట్రపతి భవనానికి అటూ ఇటూ నార్త్ సౌత్ బ్లాక్ లో ఏర్పాటు కాబోతుందని తెలిపారు. 1947 నుంచి నేటి వరకు వివిధ దేశాలు కొల్లగొట్టిన శాసనాల చరిత్రను తిరిగి దేశానికి తెచ్చేందుకు కృషి జరుగుతోందన్నారు. మోడీ చొరువతో వివిధ దేశాలనుంచి 314 దేశ కళా సంపదను దేశానికి తీసుకొచ్చామన్నారు. శిలా శాసనాలు, నాణేలు, గత సంపద ఎక్కడ కనిపించినా రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం అందించాలన్నారు. దేశ అస్తిత్వానికి ప్రతీకలు శాసనాలని, దేశ చరిత్ర భావితరాలకు తెలియజేసేందుకు మోడీ ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఐదు నెలల్లో ఎపిగ్రఫీ మ్యూజియం రూపుదిద్దుకావాలని అధికారులకు కిషన్ రెడ్డి ఆదేశాలు ఇచ్చారు.

prajamantalau daily pages (06-02-24)_times of varha main (13-2).qxd 2/6/2024 4:52 AM Page 4



# జగిత్యాల జిల్లా ట్రస్మా కార్యదర్శిగా బండి మహాదేవ్

**జాయింట్ సెక్రటరీ గా బ్రహ్మన్న గారి శంకర్ శర్మ, క్రీడా కార్యదర్శిగా ఏంఏ. భారీ**

కోరుట్ల ఫిబ్రవరి 05 (ప్రజామంటలు):



జగిత్యాల జిల్లా కొండగట్టు బృందావన్ రిసార్ట్ లో ఫిబ్రవరి 04 ఆదివారం జరిగిన ట్రస్మా కార్యవర్గ ఎన్నికలలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా కోరుట్ల పట్టణ ప్రైవేట్ పాఠశాలల కరస్పఒడెంట్లు బండి మహాదేవ్, జాయింట్ కార్యదర్శిగా బ్రహ్మన్న గారి శంకర్ శర్మ, క్రీడా కార్యదర్శిగా భారీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వారు మాట్లాడుతూ రాష్ట్రం లోనే జగిత్యాల జిల్లా ట్రస్మా ఒక గుర్తింపు పొందిందని ఈ వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని సంఘ సమస్యలు పరిష్కరించటంలో ఎప్పుడు ముందుంటామని అన్నారు. మా మీద నమ్మకం ఉంచి ఎన్నుకున్నందుకు ప్రతి కరస్పాండెంట్ మిత్రునికి ధన్యవాదములు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక



వేలేర్ ఫిబ్రవరి 05 (ప్రజామంటలు):

వేలేర్ మండల కేంద్రంలో సోమవారం రోజున వేలేర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన కమిటీని సింగపురం ఇందిరక్క ఆదేశాలనుసారం ఎన్నుకోబడినది మండల అద్యక్షులు కత్తి సంపత్ ఆద్వర్యంలో వేలేరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అద్యక్షునిగా కారంఁశీనువాస్ రెడ్డి,ఉపాధ్యక్షుడు గుండు రమేష్ ఁపదానకార్యదర్శి కొయ్యడ శంకర్ సహాయకార్యదర్శి సూఁతపు దుర్గరాజు కోశాదికారి మునిగడప రమేష్ సలహాదారులు మహ్మద్ ఖాసీం గార్లను ఎన్నుకోవడం జరిగింది అదేవిధంగా యూత్ కాంఁగెస్ అద్యక్షులుగా ఇట్టబోయిన భరత్ ఉపాధ్యక్షులు అక్కలఁపశాంత్ ఁపదాన కార్యదర్శి జెట్టి అరవింద్ సహాయకార్యదర్శి గజ్జెల్లి రాజేష్ కోశాధికారి ఫరీద్ పాష,, సలహాదారులు గుండు రంజీత్ గార్లను ఎన్నుకోవడం జరిగింది. బీసీ సెల్ అద్యక్షులు గుండు సాంబరాజు, కిసాన్ సెల్ అద్యక్షులు గుండు శంకరయ్య, యస్ సి సెల్ అద్యక్షులు అందెరాజు, మైనార్టీ సెల్ యూత్ అద్యక్షలు యస్.కె. పాష, ఉపాధ్యక్షులు ఆరిఫ్, కార్యదర్శి రఫీ లను ఎన్నుకోవడం జరిగింది. కార్యఁకమంలో సీనియర్ నాయకులు యువజన నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంకు 25,116 విరాళం

కొడిమ్యాల ఫిబ్రవరి 05 (ప్రజామంటలు):



కొడిమ్యాల మండల కేంద్రంలో నిర్మాణం జరుగుతున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయమునకు కొడిమ్యాల గ్రామానికి చెందిన చెన్న నర్సయ్య- జమున మనుమడు మనుమరాలు వేణు-సోని ల కుటుంబం ఆలయానికి "శాశ్వత చందాదారులు"గా రు. 25,116 (ఇరువై అయిదు వేల నూట పదహారు) ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయానికి ధన రూపేనా సహకరించిన దాతలకు అర్చకులు నాగరాజు రమేష్ స్వామివారి తీర్థ ప్రసాదములు అందజేసి మంగళ శాసనములతో ఆశీర్వదించారు. ఆలయ నిర్మాణానికి, అభివృద్ధికి సహకరించిన దాతల కుటుంబానికి గ్రామస్తుల తరఫున నిర్మాణ కమిటీ తరఫున భక్తుల తరఫున ప్రత్యేక ధన్యవాదములు. ఇట్టి కార్యక్రమంలో భక్తులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బి.జె.పి...బి.ఆర్.ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారిగా చేరికలు



ఇల్లందకుంట ఫిబ్రవరి 05 (ప్రజా మంటలు):

మల్యాల గ్రామం నుంచి బిజెపి, మరియు బిఆర్ఎస్,నుండి కాంగ్రెస్ పార్టీ లోకి చేరిన నాయకులు, రైతు బంధు కోఆర్డినేటర్,ఆరే రమేష్ రెడ్డి గారు,మాజీ సర్పంచ్, మరియు ఎంపిటిసి, గుడెపు ఓదేలు, ప్రస్తుత ఉపసర్పంచ్ గండు కుమార్ యాదవ్, వార్డు మెంబర్ గొర్రె మహేందర్ యాదవ్, బిజెపి బూత్ ఇంచార్జీ సంగ లింగయ్య యాదవ్, టిఆర్ఎస్ మాజీ గ్రామశాఖ అధ్యక్షులు అరెల్లి మహేందర్ గౌడ్, తాడెం భాస్కర్, తిగుల్ల ఓదేలు, తోగరు లింగయ్య, అలాగే నాయకులు కార్యకర్తలు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ రావు సమక్షంలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడెపు సారంగపాణి, బొమ్మ శ్రీనివాస్ గౌడ్, మనసాని రవి యాదవ్, గుడెపు ఓదేలు, గుడెపు జీయర్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# గంగుల శ్రీనివాస్ కు జాతీయ పురస్కారం

రాయికల్ ఫిబ్రవరి 05 (ప్రజామంటలు):



రాయికల్ మండలం మైతపూర్ గ్రామానికి చెందిన గంగుల శ్రీనివాస్ సహృదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. గతంలో నిరుపేద లకు అన్నదానం, పేద యువత వివాహానికి ఆర్థిక సహాయం, రోగులకు ఆర్థిక చేయూత ఇలా ఆయన చేసిన అనేక సేవలను పురస్కరించుకొని యువ చైతన్య యూత్ వెల్ఫేర్ సొసైటీ తెలంగాణ జాతీయ నాయకులు వివేకానంద, సుభాష్ చంద్రబోస్ జయంతోత్సవాలను పురస్కరించుకొని జాతీయ పురస్కారాలు వరంగల్ జిల్లా హన్మకొండ పట్టణంలోని టిఎన్జీవో భవన్ లో గంగుల శ్రీనివాస్ కు జాతీయ పురస్కారాన్ని అందించారు. ఇట్టి సందర్భంగా ఆయన చేసిన సేవలను నిర్వాహకులు కొనియాడారు.

# మహిళా సంక్షేమమే మన ప్రభుత్వ ధ్యేయం

**ఆర్ పి లతో పాటు గ్రామ వివోఏ లకు రు 10 వేల వేతనం అందేలా కృషి**

**పట్టభద్రుల ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి భరోసా**



జగిత్యాల, ఫిబ్రవరి 5 ( ప్రజామంటలు):

మహిళా సంక్షేమం ప్రభుత్వల బాధ్యత అని, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమం కు కట్టుబడి ఉందని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక దేవిశ్రీ గార్డెన్ లో మెప్మా పరిధిలో పనిచేస్తున్న రిసోర్స్ పర్సన్‌ల సమస్యల పరిష్కారంపై ఏర్పాటు చేసిన సమావేశంకు జీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్‌ల సంఘం పక్షాన తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జీవన్ రెడ్డికి ఆర్.పీలు వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళ సాధికారత, బలోపేతం తోనే కుటుంబం, సమాజం బాగుపడుతుందన్నారు. 2004లో స్వర్గీయ మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి మహిళా సంఘాల సభ్యులకు అండగా నిలిచేందుకు పావలా వడ్డీ పథకాన్ని ప్రారంభించి అమలు చేశారన్నారు. 2009-14 మధ్య కాలంలో పావలా వడ్డీ స్థానంలో ఉచిత వడ్డీ కార్యక్రమం అమలు అయ్యిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో వడ్డీ రాయితీ అమలు చేయకపోగా, అమలు ప్రయత్నం సైతం పెండింగ్ లో ఉండడం దురదృష్టకరం అన్నారు. గత ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే మరిన్ని పథకాలను ప్రజలకు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆర్. పీ లకు గత ఏడు నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలను విడుదలయ్యేలా చూడడం తో పాటు, ఏప్రిల్ తర్వాత రిసోర్స్ పర్సన్ లకు రూ.10 వేల గౌరవ వేతనం అందేలా చూస్తమని, ఇదే తరహాలో గ్రామ స్థాయిలో పనిచేసే వి వో ఏ లకు సైతం పదివేల వేతనం అందేలా తన వంతు కృషి చేస్తానన్నారు. 2014 కు పూర్వం పీఎఫ్ కలిగిన వారికే బీడీ పెన్షన్ వచ్చిందని, తర్వాత క్రమంలో ప్రకటనలు తప్ప 2018 తరవాత కొత్తగా ఒక్క బీడీ పెన్షన్ మంజూరు కాలేదన్నారు. కానీ మన ప్రభుత్వం లో వచ్చే బడ్జెట్ నుండి బీడీ పీఎఫ్ కలిగిన బీడీ కార్మికులు అందరికి పెన్షన్ అందేలా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. అలాగే లబ్ది అందని గృహిణి కి సైతం లబ్ది చేకూర్చాలనే సంకల్పంతో రు.2500/- అందించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. యూపీఏ ప్రభుత్వం హయాంలో సిలిండర్ ధర రూ.400/- లకు ఇస్తే, ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అదే సిలిండర్ ధరను రూ.1200/- లకు పెంచిందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీ ల్లో భాగంగా మార్చి నుండి రూ.500/- లకే సిలిండర్ అందించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. అట్లాగే 200 యూనిట్ల లోబడి విద్యుత్ రాయితీ కింద ఉచిత విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రభుత్వం ఆలోచన విధానమే మహిళా సంక్షేమమని, అందుకే మహిళా సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ప్రభుత్వం, మహిళా సంఘలా ద్వారా మహిళలోకానికి వారధిగా ఉన్న రిసోర్స్ పర్సన్ లు, గ్రామ స్థాయిలో వివో ఏ ల పాత్ర కీలకం అని, వారి సేవలకు అండగా నిలిచేందుకు సీఎం రేవంత్ రెడ్డి సహాకారంతో సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పెండింగ్ వేతనాలు విడుదల చేయించడం తో పాటు ఏప్రిల్ తర్వాత జీవో ప్రకారం వచ్చే 6000/- సంఘాల ద్వారా వచ్చే 2000/-లను కలుపుకొని ప్రభుత్వం మరో రెండు వేలు కలిపి మొత్తంగా రూ.10 వేల గౌరవవేతనం ఆర్ పి అండ్ వి వో ఏ లకు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. వీటితో పాటు సమస్యల పరిష్కారం, అవసరమైన సహాకారం అందిస్తామన్నారు. జగిత్యాల పట్టణంలో ఉన్న మెప్మా బిల్డింగ్ ను తిరిగి మెప్మా కే అప్పగించేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశం లో ఆర్పి ల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగ భూషణం, జిల్లా మహిళా. కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పిప్పరి అనిత తో పాటు జిల్లాలోని ఆయా మున్సిపాలిటీలలో పనిచేస్తున్న రిసోర్స్ పర్సన్ లు పాల్గొన్నారు.

# జిల్లా అధికారులు ప్రజావాణికి తప్పక హాజరు కావాలి

జగిత్యాల ఫిబ్రవరి 05 (ప్రజామంటలు):



జిల్లా అధికారులు ప్రజావాణి కి తప్పని సరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో ప్రజా వాణి కార్యక్రమాన్ని నిర్వహించి పలు సమస్యలపై దరఖాస్తుదారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని, ద్వితీయ శ్రేణి అధికారులు, సిబ్బందిని హాజరవుతున్నట్లు గమనించడం జరిగిందని, ఇకముందు జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, గృహలక్ష్మి, రెండు పడక గదుల ఇండ్లు కేటాయింపు, పింఛన్లు మంజూరు, తదితర అంశాలపై ( 46) దరఖాస్తులు రావడం జరిగాయని తెలిపారు. రాష్ట్రస్థాయి లో జరిగే ప్రజావాణిలో జిల్లా కు సంబంధించి ఇప్పటివరకు ఐదు విడతల్లో 90 అర్జీలు రావడం జరిగాయని తెలిపారు. ఇందులో 58 అర్జీలకు సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి జవాబు సమర్పించడం జరిగిందని, మిగతావి పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. ఆయా అర్జీలకు సంబంధించిన క్లుప్తంగా వివరణలు దరఖాస్తు దారునికి పంపుతూ కలెక్టరేట్ కార్యాలయానికి ప్రతిని పంపించాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర స్థాయి అర్జీలకు సంబంధించిన వివరాలు రిజిస్టర్ లో నమోదు చేయాలని, అర్జీల పై తీసుకున్న చర్యలు ఆ రిజిస్టర్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రజావాణి అనంతరం సమన్వయ సమావేశం లో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మామిడి, పసుపు, నువ్వుల పంటల సాగు ఎక్కువగా ఉన్నందున ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ల స్థాపనకు ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారుచేయాలని వ్యవసాయం, ఉద్యానవనం, పరిశ్రమల శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలో పండిస్తున్న మామిడి రైతులకు అవగాహన కల్పించి బ్రాండెడ్ మామిడి ఇతర ప్రాంతాలకు ఎక్స్పోర్ట్ చేసే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. జిల్లాలోని రైతులకు అదనపు ఆదాయ మార్గాల క్రింద కూరగాయల సాగుకు ప్రోత్సహించాలని ఉద్యానవన అధికారులకు సూచించారు. రానున్న సమ్మక్క సారలమ్మ జాతరకు జిల్లా నుండి వెళ్ళే భక్తులకు ఆర్టీసి బస్సులను నడిపించాలని ఆర్టీసి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీఓ రాజేశ్వర్, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నరేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి హన్మంతు రావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి, మత్తు పదార్థాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

**అల్లాదుర్గం సీ.ఐ. రేణుక**

రేగోడు ఫిబ్రవరి 05 (ప్రజామంటలు):



బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని అల్లాదుర్గం సి.ఐ. రేణుక అన్నారు. సోమవారం రేగోడు పోలీస్ స్టేషన్ను ఆమె సందర్శించారు, ఈ సందర్భంగా సిఐ రేణుక మాట్లాడుతూ... మద్యం గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలు విక్రయాలు జరిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వాహనదారులు వాహనాలకు సంబంధించిన ఆర్సి ఇన్సూరెన్స్ లైసెన్స్ పేపర్లను దగ్గర ఉంచుకోవాలని సూచించారు, ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజయ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విజ్ డం విద్యార్థులకు సన్మానం

రాయికల్ ఫిబ్రవరి 05 (ప్రజామంటలు):



లయన్స్ క్లబ్ రాయికల్ వారు ఫిబ్రవరి 4వ తేదీ ఆదివారం మెట్ పల్లి లో జరిగిన రీజియన్ మీట్ కార్యక్రమంలో బ్యానర్ ప్రజెంటేషన్ కార్యక్రమంలో మొదటి బహుమతి పొందడం జరిగింది. అందులో ముఖ్యంగా శ్రీరామ లక్ష్మణ జానకి సమేత హనుమంతుడు వేషధారణలతో పాటు వారి ప్రవచనాలు, రామాయణ గానం పై లవకుశుల అభినయం ప్రధాన పాత్ర పోషించాయి. అందుకుగాను పౌరాణిక పాత్రలు పోషించి ప్రధమ బహుమతి రావడానికి కారణమైన పట్టణంలోని విజ్ డం హై స్కూల్ విద్యార్థులకు ఘనంగా సన్మానం చేశారు. అలానే అన్ని రంగాలలో విద్యార్థులను ప్రోత్సహిస్తూ,వారి సర్వాంగీన వికాసానికి కృషి చేస్తూ, నిన్న జరిగిన ట్రస్మా జగిత్యాల జిల్లా ఎన్నికల్లో జిల్లా ఉపాధ్యక్ష పదవిని చేపట్టిన పాఠశాల కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి ని అభినందిస్తూ వారికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల ఆది రెడ్డి కార్యదర్శి మొసరపు శ్రీకాంత్, కోశాధికారి గంట్యాల ప్రవీణ్, జడ్పీ కాటిపల్లి రాంరెడ్డి డిసి మ్యాకల రమేష్, కడకుంట్ల నరేష్, బొమ్మకంటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# గౌతమ్ హై స్కూల్లో రజతోత్సవ వేడుకలు

కోరుట్ల ఫిబ్రవరి 05 (ప్రజామంటలు )






కోరుట్ల పట్టణంలోని గౌతమ్ హైస్కూల్లో ఘనంగా రజతోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల కరస్పాండెంట్ ఏం.ఏ. గఫార్ మాట్లాడుతూ.... మా విద్యా సంస్థలు ప్రారంభించి నేటికీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రజతోత్సవ వేడుకలు ఒక పండగల జరుపుకుంటున్నామని విద్య అందరిదీ అది అందరికి చేరాలానే ఉద్దేశ్యంతో గౌతమ్ విద్యా సంస్థ లను ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల అధ్యక్షులు ఏం.ఏ. కిజర్, కార్యదర్శి ఏం.ఏ. అఫ్రోజ్ మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ముల్కనూర్ మహిళా డైయిరీ ఐఎస్ఓ సర్టిఫికెట్

**మరో ఏడాదికి రెన్యువల్**

భీమదేవరపల్లి ఫిబ్రవరి 05 (ప్రజామంటలు):



పాడి పారిశ్రామిక రంగంలో నాణ్యతపై దృష్టి సారిస్తూ పాల ఉత్పత్తిలో పరిశుభ్రమైన అంతర్జాతీయ ప్రమాణాలకు అధిక నాణ్యత గల ఐఎస్ఓ (ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డ్ డైజేషన్) ప్రకారం ములుకనూరు డెయిరీని ఐఎస్ఓ (అంతర్జాతీయ నాణ్యత ప్రమాణాలు) పరిశీలించండం కొరకు టియువి సంస్థ ప్రతినిధి రాంబాబు సందర్శించారు. వీరి సమక్షంలో డేయిరీలో పాల సేకరణ, ప్రాసెస్, నాణ్యత, అమ్మకాలు (అంతర్జాతీయ నాణ్యత ప్రమాణాలు) ప్రకారం పరిశీలించారు. మూలుకనూరు డైయిరీ పాటిస్తున్న నాణ్యత ప్రమాణాలకు సంతృప్తి వ్యక్తం చేశారు. ఐఎస్ఓ సరిటిఫికెట్ మరో సంవత్సరం వరకు రెన్యువల్ పొడిగించారు. గతంలో ఐఎస్ఓ 9001-2008 కోడ్ ఉండగా, అడ్వాన్స్ గా, ఐఎస్ఓ 22000-2018 కోడ్ తో 2020 - 2021 సంవత్సరంలో పొందినట్లు, ఇది రెండవసారి రెన్యువల్ అయినట్లు అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీ, జనరల్ మేనేజర్ మారుపాటి భాస్కర్ రెడ్డి లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైయిరీ సిబ్బంది కొట్టే శ్రీదేవి, కాయిత శ్రీదేవి, వేముల విద్యుల్లత, రవీందర్, సురేందర్ రెడ్డి, సంపత్, రవికుమార్, కొండల్ రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

prajamantalau daily pages (06-02-24)_times of varha main (13-2).qxd 2/6/2024 4:52 AM Page 5



11

# నిందితులపై వెంటనే చర్యలు తీసుకోవాలి

**ప్రభుత్వం మారిన విద్యార్థులపై ఆగని అరాచకాలు**

**వార్డెన్ ను వెంటనే సస్పెండ్ చేయాలి**

**నిందితులను కఠినంగా శిక్షించాలి**

**ఎబివిపి నగర కార్యదర్శి మాడవేనీ సునీల్ డిమాండ్**



కోరుట్ల ఫిబ్రవరి 05 (ప్రజామంటలు):


అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కోరుట్ల శాఖ ఆధ్వర్యంలో పాత మున్సిపల్ కార్యాలయం వద్ద భువనగిరి వసతి గృహంలో జరిగిన ఘటన పై నిరసన కార్యక్రమం, ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మాడవేణి సునీల్ మాట్లాడుతూ భువనగిరిలో పదవ తరగతి విద్యార్థుల మృతిపై అనేక అనుమానాలు కలుగుతున్నాయి. విద్యార్థుల వసతి గృహాల్లోకి ఆటో డ్రైవర్లు ఎలా ప్రవేశిస్తారు అని వార్డెన్ అనుమతి లేకుండా ఆటో డ్రైవర్లు హాస్టల్ లోకి ఎలా వచ్చారాణి ప్రశ్నించారు.. విద్యార్థుల తల్లి, దండ్రులు పదే పదే పిర్యాదు చేసిన వార్డెన్ ఎందుకు చర్యలు తీసుకోలేదు. వసతి గృహాల్లో భద్రత వైఫల్యం స్పష్టంగా కనిపిస్తుంది.

దీనిపై ప్రభుత్వం ఎందుకు స్పందిం చడం లేదు. ప్రభుత్వం ఏర్పడి ఇని రోజులు గడుస్తున్న విద్యా శాఖకు మంత్రి లేదు. అసలు ప్రభుత్వానికి విద్యా వ్యవస్థ పై ఎంత దూర దృష్టి ఉందో అర్థం అవుతోంది అని అన్నారు. రోడ్ మీద ఫుడ్ స్టాల్ తొలగిస్తే వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి ఇద్దరు పదవ తరగతి విద్యార్థులు మరణిస్తే స్పందన లేదు. ఈ ఘటనను ఎబివిపి తీవ్రంగా ఖండిస్తుంది. మరణించిన విద్యార్థులకు కుటుంబానికి వెంటనే న్యాయం చేయాలి. ప్రభుత్వం ఇకనైనా స్పందించకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఎబివిపి తరుపున హెచ్చరిస్తున్నాము. గత ప్రభుత్వం మంత్రులని, ఎమ్మెల్యేను ఎలా అయితే నీలాదీశామో ప్రభుత్వం విద్యార్థులకు అన్యాయం చేస్తే ఈ ప్రభుత్వం మంత్రులకు, ఎమ్మెల్యేకు కూడా ఆ పరిస్థితి తప్పదు అని హెచ్చరించారు. ఈ ఘటనపై వెంటనే విచారణ జరిపి నిందితులపై కఠినంగా చర్యలు తీసుకోవాలి. విద్యార్థుల వసతి గృహాల్లో భద్రత కల్పించాలి అన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి మాసం వినయ్, రాఘవేంద్ర, మని, గంగ సాగర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఓగులాపూర్ గ్రామపంచాయతీ తాజా మాజీ పాలకవర్గాన్ని సన్మానించిన

**సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు బూడిద సదాశివ**

చిగురుమామిడి ఫిబ్రవరి 05 (ప్రజామంటలు):



చిగురుమామిడి మండలం ఓగులాపూర్ గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ బోయిని శ్రీనివాస్, ఉప సర్పంచ్ కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి లతో పాటు వార్డు సభ్యులు మరియు కో ఆప్షన్ సభ్యులను మరియు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి ఉమ్మెంతల శ్రీనివాస్ రెడ్డి గ్రామపంచాయతీ కార్యదర్శి మహంకాళి హరీష్ లను సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు బూడిద సదాశివ సన్మానించారు. సోమవారం ఓగులాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో జరిగిన తాజా మాజీ పాలకవర్గ సభ్యులకు ఆత్మీయ వీడ్కోలు సన్మాన మహోత్సవ కార్యక్రమం ప్రత్యేక అధికారి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా సదాశివ బూడిద సదాశివ మాట్లాడుతూ 2019 జనవరిలో గ్రామపంచాయతీకి జరిగిన ఎన్నికల్లో గ్రామ సర్పంచ్ గా బోయిని శ్రీనివాస్,ఉప సర్పంచ్ గా కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి లతోపాటు వార్డు సభ్యులు ఎన్నికై గత నెల 31న వారి పదవీకాలం పూర్తి అయిదు సంవత్సరాలు అయినదని గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామంలో సిసి రోడ్లు,మురికి కాలువలు, వీధిదీపాలు, స్మశాన వాటిక ,క్రీడా ప్రాంగణం లాంటి అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేశారని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో వారు ఎంతో కృషి చేశారని, గ్రామస్తులు అందరి సహకారంతో గ్రామంలో బొడ్రాయినీ నెలకొల్పి అందరి మన్ననలు పొందారని, పదవి ఉంటేనే ప్రజా సేవ చేయడం కాదు, నిరంతరం ప్రజల కోసం, ప్రజల మధ్య ఉండి పనిచేస్తే ప్రజలు ఆదరిస్తారని, పనిచేసే నాయకులుగా భవిష్యత్తులో మరింత ముందుకు సాగాలని సదాశివ వారికి సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో గ్రామ అభివృద్ధి కోసం సహకరించిన గ్రామ ప్రజలకు, అధికారులకు సిబ్బందికి తాజా మాజీ సర్పంచ్ బోయిని శ్రీనివాస్,ఉప సర్పంచ్ కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ వీడ్కోలు సన్మాన మహోత్సవ కార్యక్రమంలో ఎంపీటీసీ అందే స్వప్న - చిన్న స్వామి, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ తాటిపెల్లి ఈశ్వరయ్య, తాజా మాజీ వార్డు సభ్యులు జూపెల్లి అనూష, గుముడాల ప్రభాకర్ రెడ్డి, బద్దం సంతోష్ రెడ్డి, బాణాల సత్తవ్వ,తాటిపెల్లి అంజయ్య, బోయిని శాంతవ్వ, జెల్ల ఎల్లవ్వ, కో-ఆప్షన్ సభ్యులు కోమటిరెడ్డి ముత్యంరెడ్డి, సునీత తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామ సేవ సమితి ఆధ్వర్యంలో సర్పంచ్ కి సన్మానం

రాయికల్ ఫిబ్రవరి 05 (ప్రజా మంటలు)



రాయికల్ మండలం ఇటిక్యాల సర్పంచ్ పదవి కాలం ముగిసిన సందర్భంగా గ్రామ సేవా సమితి ఆధ్వర్యంలో సర్పంచ్ సామల్ల లావణ్య వేణు కు,ఉపసర్పంచ్ కదర్ల చంద్రశేఖర్ కు గ్రామ సేవ సమితి అధ్యక్షుడు కంటే విష్ణు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కంటే విష్ణు,ఎంపీటీసీ రాధ ఆదిరెడ్డి, పాక్స్ చైర్మన్ మహిపతి రెడ్డి,మాజీ ఎంపీపీ గంగిరెడ్డి, మాజీ సర్పంచ్ నీరేటి శ్రీనివాస్, ఉత్కం సాయగౌడ్, ఉపాధ్యక్షుడు సిరికొండ రాజు, కోశాధికారి శేఖర్,ఉపసర్పంచ్ శేఖర్, కొల్లూరి వేణు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఫైరింగ్ ప్రాక్టీస్

జగిత్యాల ఫిబ్రవరి 05 (ప్రజామంటలు):



జిల్లాలో పని చేస్తున్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి సోమవారము జిల్లాలో ఏర్పాటు చేసిన ఫైరింగ్ రేంజ్ నందు ఫైరింగ్ శిక్షణ ఇచ్చి ఫైరింగ్ ప్రాక్టీస్ చేయించడం జరిగింది. శిక్షణలో భాగంగా జిల్లాలో పని చేస్తున్న సిబ్బందికి ఇచ్చే ఫైరింగ్ శిక్షణ ను జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ సందర్శించి సిబ్బందికి ఇచ్చే ఫైరింగ్ శిక్షణ ను పర్యవేక్షించారు. అనంతరం ఎస్పీ కూడా ఫైరింగ్ ప్రాక్టీస్ చేయడం జరిగింది. ఎస్పీ మాట్లాడుతూ... ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ కూడా అధునాతన టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవడం తో పాటుగా అన్ని రకాల ఆయుధ పరిజ్ఞానం కూడా కలిగి ఉండాల ని, సిబ్బంది వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరిచేందుకు శిక్షణలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ శిక్షణలో నేర్పించిన మెలకువులను శ్రద్ధతో అభ్యసించి సమయానుకూలంగా శాంతిభద్రతలు పరిరక్షణకు ఉపయోగించాలని అన్నారు. ఫైరింగ్ లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులను సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఈ శిక్షణలో అడిషనల్ ఎస్పీలు ప్రభాకరరావు , భీమ్ రావు, డీఎస్పీలు వెంకట స్వామి, రవీంద్ర రెడ్డి, రవింద్ర కుమర్,రంగ రెడ్డి, ఎస్ బి, సి సిఎస్ ఇన్స్పెక్టర్ లు నాగేశ్వర్ రావు, వేంకటేశ్వర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్స్ లు జానిమియా, వేణు సి.ఐ లు రిజర్వ్ ఎస్సై లు, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహాదేవ స్వామి ఆలయ అధ్యక్షులుగా పిట్టల నరేష్



కోరుట్ల ఫిబ్రవరి 05 (ప్రజామంటలు):

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం లో గల అతి ప్రాచినమైన మహాదేవ స్వామి ఆలయ కమిటీ కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల శాసన సభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ హాజరయ్యారు. కమిటీలో అధ్యక్షులుగా పిట్టల నరేష్ ఉపాధ్యక్షులుగా పాలెపు పెద్దరాజం, పిట్టల లింగం, బోయిని రవీందర్, ప్రధాన కార్యదర్శి గెల్లే శ్రీనివాస్ లతో కమిటీ సభ్యులు ఎమ్మెల్యే సంజయ్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికై అధ్యక్షునిగా భాద్యత తీసుకొన్న నరేష్ మాట్లాడుతూ%ొా%. మహాదేవ స్వామి ఆలయం అతి ప్రాచినమైనదని ఈ ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని భక్తుల మరియు మా కమిటీ సభ్యుల సహకారంతో ఆలయ పరిరక్షణ తో పాటు సనాతన ధర్మాన్ని రక్షించుటకు మనిషి మంచి మార్గంలో వెళ్ళడానికి దేవాలయాల సందర్శన చాలా ఉపయోగ పడుతుందని అన్నారు. దేవాలయ సలహాదారులుగా డాక్టర్ వేముల ప్రభాకర్, మంచాల జగన్, బండి మహాదేవ్, రాచమడుగు శ్రీనివాస్ రావు, ఆకుల మల్లికార్జున్ జంబర్తి రమేష్ నియమించారు. ఈ కార్యక్రమంలో బిఆరెస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, గడ్డం మధు, భూమరెడ్డి, బెజ్జరపు రాజు, అరుణ్, గట్ల నరేశ్, భక్తులు పాల్గొన్నారు.

## విద్య వల్ల వినయం వస్తుంది విద్యాధానం చాలా గొప్పది

**కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్**

కోరుట్ల ఫిబ్రవరి 05 (ప్రజామంటలు):



విద్య వల్ల వినయం వస్తుందని ఆ వినయం మన విజ్ఞానాన్ని పెంపొందించడంలో సాటి మనిషిని గౌరవించడంలో ఉపయోగ పడుతుందని అందుకే అన్ని దానాలలో విద్యాదానం గొప్పదని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పేర్కొన్నారు. సోమవారం జి.ప.ఉ. ఏఖీన్ పూర్ పాఠశాలలో డిక్షనరీస్ పంపిణి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కోరుట్లకు చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ మార్గం దిలీప్ కుమార్ పాఠశాలలోని మొత్తం 110 మంది ఆక్స్ ఫర్డ్ పాకెట్ డిక్షనరీస్ మరియు ఆటోమేటిక్ బెల్ రింగింగ్ సిస్టమ్ ను ఇవ్వగా వాటిని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ విద్యార్థులకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజేష్, అన్నం అనిల్, మోహన్ రెడ్డి, బద్ది మురళి, గ్రామ పెద్దలు, ప్రధానోపాధ్యాయులు మార్గం రాజేంద్ర ప్రసాద్, ఉపాధ్యయులు శంకరయ్య, ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలోని పలు గ్రామాల్లో శంకుస్థాపన



గొల్లపల్లి ఫిబ్రవరి 05( ప్రజామంటలు):

గొల్లపెల్లి మండలంలోని వెనుగుమట్ల బొంకుర్ అబ్బాపూర్ గొల్లపెల్లి శ్రీరాముల పల్లి గ్రామా ల్లో సోమవారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పర్యటించి ఎన్.ఆర్.జి.ఎస్. కింద మంజూరు అయిన పలు సిసి రోడ్లకు సంబందించిన పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం వెనుగుమట్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలకు సంబంధించిన పలు సమస్యలను యజమాన్యం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి అట్టి సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గొల్లపల్లి వైశ్య భవనంలో పత్రిక విలేకరి సమావేశంలో మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గ ప్రజలు తమను ఆశీర్వదించి ఈ ప్రాంత ఎమ్మెల్యే గా తనను గెలిపించిన ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలలో రెండింటినీ అమలు చేశాము మరో రెండు గ్యారంటీలైన 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి హామీలకు క్యాబినేట్ ఆమోదం తేలుపడం వాటిని త్వరలోనే అమలుచేస్తామని,గత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన కొప్పుల ఈశ్వర్ ఈ ప్రాంత ప్రజల గురించి ఎప్పుడూ ఆలోచించలేదని, మేడారం రిజర్వాయర్, కాళేశ్వరం లింక్ 2 ద్వార ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించే ఆలోచన కూడా గత ప్రభుత్వ నాయకులకు లేదని, కానీ మా ప్రభుత్వంలో ప్రతి రైతును ఆదుకుంటామని, ఈ ప్రాంతలోని చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తామని,ప్రతి గ్రామ గ్రామాన నేనే స్వయంగా వెళ్లి ప్రతి ఒక్కరి సమస్యలను తెలుసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముష్కు నిశాంత్ రెడ్డి యూత్ అధ్యక్షులు ఓరగంటి తిరుపతి, పట్టణ అధ్యక్షులు నేరెళ్ల మహేష్,ఎంపీటీసీ లంబధనవ్వ లక్ష్మణ్, మాజీ సర్పంచులు చిర్ర గంగాధర్, రేవెల్ల సత్యనారాయణ, పూరం శెట్టిపద్మ, వెంకటేష్, రాజ్యలక్ష్మి తిరుపతిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్, నాయకులు గురుజల బుచ్చిరెడ్డి, కచ్చూ మల్లయ్య, పల్లెర్ల వీరేశం, రంగు శ్రీనివాస్, కాశ గంగాధర్, ఓర్సు విజయ్, కొక్కుల జలేందర్, యకులు మరియు వివిధ గ్రామాలపార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## దుబ్బమల్లన్న స్వామి వారి జాతర

**పాల్గొన్న ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్**

మల్లాపూర్ ఫిబ్రవరి 05 (ప్రజామంటలు):



మల్లాపూర్ మండలంలోని ఓబులాపూర్ గ్రామంలో జరుగుతున్న దుబ్బ మల్లన్న స్వామి వారి జాతర,అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్. వారితో బిఆర్ఎస్ నాయకులు అలిశెట్టి రవి, కోటగిరి బక్కన్న, ఎర్ర రమేష్, కమలాపూర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రెండో బిడ్డకు తండ్రి కాబోతున్న విరాట్ అనుష్క.!

టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ ఇంగ్లండ్ తో తొలి రెండు టెస్టులకు దూరంగా ఉన్నాడు. కోహ్లీ అర్ధాంగి అనుష్క రెండో బిడ్డకు జన్మనిస్తుండడం వల్లే కోహ్లీ విరామం తీసుకున్నాడని ప్రచారం జరిగింది. ఆ ప్రచారం నిజమేనని తాజాగా దక్షిణాఫ్రికా క్రికెట్ దిగ్గజం ఏబీ డివిలియర్స్ వ్యాఖ్యలతో స్పష్టమైంది. కోహ్లీ మరోసారి తండ్రి కాబోతున్నాడని డివిలియర్స్ యూట్యూబ్ లైవ్ లో వెల్లడించాడు. కొన్నిరోజుల కిందటే తాను కోహ్లీతో చాటింగ్ చేశానని, కోహ్లీ రెండో బిడ్డ ఈ ప్రపంచంలోకి రాబోతున్న విషయం వాస్తవమే అని తెలిపాడు.

## విద్యా కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయాలి

**టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నన్నెబోయిన తిరుపతి**






**భీమదేవరపల్లి ఫిబ్రవరి 05 (ప్రజామంటలు):** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గట్లనర్సింగాపూర్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు రాష్ట్ర మహాసభల గోడపత్రికను విడుదల చేశారు. ఈ ఆవిష్కర ణలో పాల్గొన్న టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నన్నెబోయిన తిరుపతి మాట్లాడుతూ. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సమీక్ష నిర్వహించాలని, ప్రభుత్వ బడులు బలోపేతం కావాలంటే "విద్యా కమిషన్" ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 11,12 తేదీల్లో ఖమ్మంలో జరిగే రాష్ట్ర విద్యా మహాసభలను విజయవంతం చేయాలని టీచర్లకు పిలుపునిచ్చారు. ఈ విద్యా మహాసభల్లో సామాజిక, ఆర్థిక, విద్యారంగ, రాజకీయ అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు. సభలకు ముఖ్య అతిథులుగా ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు హాజరవుతారని తెలిపారు. వక్తలుగా ప్రొఫెసర్లు హరగోపాల్, కోదండరాం, చింతకింది కాశీం, బుర్ర రమేశ్, నర్సింహారెడ్డి, వేణుగోపాల్, ప్రసాద్ లు హాజరవుతారని అన్నారు. ఈ ఆవిష్కరణలో భీమదేవరపల్లి టీపీటిఎఫ్ మండల అధ్యక్షులు కాలేసి కొమురయ్య, ఉపాధ్యక్షులు దొంతరవేని లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి ఎనుగు శంకర్ రెడ్డి ఉపాధ్యాయులు రవిందర్, రేలకి, లక్ష్మి, భాగ్యలక్ష్మి, కరుణాకర్ రెడ్డి, పద్మ, ఈర్య, అశోక్ కుమార్, శ్రీనివాస్, కిరణ్ కుమార్ లు పాల్గొన్నారు.

## కాటారం పాలిటెక్నిక్ కళాశాల బాలుర వసతి గృహాన్ని ప్రారంభించిన

# ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు






**మహాదేవపూర్ ఫిబ్రవరి 05 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం పాలిటెక్నిక్ కళాశాలలో మూడు కోట్లకు నిర్మించిన బాలుర వాసవి గృహాన్ని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... గతంలో వైయస్సార్ ఆధ్వర్యంలో మారుమూల ప్రాంత విద్యార్థుల కు సైతం మంచి విద్య అవకాశాలు అందించాలని కాటారం మండలంలో ఐటిఐ పాలిటెక్నిక్ కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని 10 సంవత్సరాల తర్వాత మరో మారు ఈ ప్రాంత ప్రజలకు సేవ చేసుకునే అవకాశం తనకు లభించిందని అన్నారు3 కోట్లతో నూతనంగా నిర్మించిన ఎస్సీ బాలుర వసతి గృహంలో కొంత భాగం ప్రత్యేకంగా బాలికలకు సైతం ప్రత్యేకంగా వసతి గృహం నిర్మాణానికి కృషి చేస్తామని ఇప్పటివరకు బాలికలకు సైతం అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేయాలని మంత్రి జిల్లా కలెక్టర్ కు సూచించారు పాలిటెక్నిక్ ఐటిఐ కళాశాలలో చదివే విద్యార్థులకు కోర్సు ముగిసిన వెంటనే ఉపాధి లభించే విధంగా వారికి నైపుణ్య శిక్షణ అందించేందుకు అవసరమైన చర్యలు ప్రభుత్వం తరపున చేపడుతామని పరిశ్రమల్లో అవసరమైన నైపుణ్యాలను తెలుసుకుంటూ అది విద్యార్థులకు అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఐటిఐ పాలిటెక్నిక్ కళాశాలలో పరిశ్రమలకు అవసరమైన నూతన కోర్సులు సైతం ప్రవేశపెడతామని అన్నారు విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలు అందించేందుకు ప్రత్యేక శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. అనంతరం కాటారం మండలం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో 16 లక్షల రూపాయ ల ఎన్ హెచ్ ఎం నిధులతో నిర్మించిన బర్త్ వెల్డింగ్ రూమ్ ను 20 లక్షల రూపాయల సి ఎస్ ఆర్ నిధులతో నిర్మించిన మెడికల్ ఆఫీసర్ క్వార్టర్స్ ను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా, ఎంపీపీ పంతకానీ సమ్మయ్య, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కోరుట్ల మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించిన కాంగ్రెస్ పార్టీ

**కోరుట్ల ఫిబ్రవరి 05 (ప్రజామంటలు):**





కోరుట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే తమ వ్యక్తిగత అవసరాల కోసం ఇంట్లో పనుల కోసం కోరుట్ల మున్సిపాలిటీ లోని సిబ్బందిని సొంతానికి గత పది సంవ త్సరాలుగా ఉపయోగించు కుంటున్నారని దీన్ని నిరసిస్తూ ఈరోజు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కోరుట్ల మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే ఇళ్లలో పని చేస్తున్నటువంటి మునిసిపల్ సిబ్బందిని వెంటనే విధుల్లోంచి తొలగిం చాలని సంబంధిత ఉద్యోగులకు ప్రభుత్వ ఖజానా నుంచి చెల్లించిన కోటి 8 లక్షల రూపా యలను రికవరీ చేయాలంటూ కోరుట్ల మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించారు. మున్సిపల్ కమిషనర్ స్పందిస్తూ విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలరులు పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## గాంధీ ఈ.ఎన్.టీ హెడ్‌గా ప్రొ.భూపేందర్ సింగ్ రాథోడ్

**సికింద్రాబాద్, ఫిబ్రవరి 05 ( ప్రజామంటలు) :**



సికింద్రాబాద్ గాంధీ మెడికల్ కాలేజీ చెవి, ముక్కు, గొంతు (ఈ.ఎన్.టీ) డిపార్ట్ మెంట్ హెడ్ గా సీనియర్ ప్రొఫెసర్ డా. జే.భూపేందర్ సింగ్ రాథోడ్ నియమితులయ్యారు. ఈమేరకు గాంధీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. కే. రమేశ్ రెడ్డి, ప్రొ. భూపేందర్ రాథోడ్ లకు నియామక పత్రాలను అందచేశారు. ఆయనకు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ ను డా. భూపేందర్ రాథోడ్ శాలువాతో సత్కరించారు. డాక్టర్ భూపేదర్ సింగ్ రాథోడ్ ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వ డాక్టర్ల అసోసియేషన్ (టీ.జీ.జీ.డీ.ఏ) గాంధీ యూనిట్ ప్రెసిడెంట్ గా కూడ వ్యవహరిస్తున్నారు. కార్యక్రమంలో గాంధీ మెడికల్ కాలేజీకి చెందిన ప్రొ. డా. శోభన్ బాబు, డా. రంగనాథ్ స్వామి, డా. కబీర్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, పీజీలు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు జగిత్యాలలో విద్యుత్ అంతరాయం

**జగిత్యాల ఫిబ్రవరి 05 (ప్రజామంటలు):**

తేదీ: 06.02.2024 మంగళ వారం ఉదయం 08.00 గంటల నుండి మధ్యాహ్నం 13: 00 గంటల వరకు విద్యుత్ లైన్లకు దగ్గర ఉన్న చెట్ల కొమ్మలు తొలగింపు కొరకు మరియు లైన్ మరమత్తుల దృష్ట్యా 11 కేవీ ఒడ్డెర కాలని మరియు 11 కేవీ మోతె రూరల్ లైన్లలో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. కావున ఒడ్డేర కాలని మరియు గొల్లపల్లి గ్రామాలకు చెందిన అన్ని రంగాల విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని దొంతి శ్రీధర్, ఏఈ ఆపరేషన్ చలిగల్ ఒక ప్రకటనలో కోరారు.

## షట్తిల ఏకాదశి

**రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494**

పుష్యమాస కృష్ణ పక్ష ఏకాదశిని షట్తిల ఏకాదశి అంటారు. తిల అంటే నువ్వులు షట్తిల ఏకాదశి రోజు ఆరు విశిష్ఠ కార్యక్రమాలు నిర్వహించడం శ్రేయస్కరమని శాస్త్రాల్లో పేర్కొన్నట్లు పండితులు చెబుతున్నారు. ఆ రోజు శ్రీమన్నారామణునికి, పితృదేవతలకు అత్యంత ప్రీతికమైనది. అందువల్ల షట్ తిల ఏకాదశినాడు ఆచరించాల్సిన ఆరు ధర్మ విధులు.

షట్తిల ఏకాదశి నాడు నిర్వర్తించాల్సిన ఆరు తిల విధులలో...1) తిలాస్నానం – నువ్వుల నూనె వంటికి రాసుకుని , నువ్వులతో స్నానం చేయాలి నువ్వులు నెత్తిమీద నుండి జాలు వారేలా స్నానం చేయాలి. 2) తిల లేపనం –స్నానానంతరం నువ్వులను ముద్ద చేసి ఆ పదార్థాన్ని శరీరానికి పట్టించడం, 3) తిల హెూమం – ఇంటిలో తిల హెూమం నిర్వహించాలి. 4) తిలోదకాలు – పితృ దేవతలకు తిలోదకాలు సమర్పించాలి. అంటే నువ్వులు నీళు వదలడం అన్నమాట , నువ్వులు బొటన వేలుకు రాసుకుని ఒక పద్ధతి ప్రకారం నీళ్లతో వదలడం. 5) తిలదానం – నువ్వులు కాని , నువ్వుల నూనె కాని ఒక బ్రాహ్మణునికి దానం ఇవ్వాలి. 6) తిలాన్న భోజనం – నువ్వులు కలిపి వండిన భోజనం భుజించడం. అంటే బియ్యం వుడికె సమయంలో నువ్వులు వేస్తే అది తిలాన్నం అవుతుంది) ఆ రోజున తిలలతో నిర్వహించే ఈ ఆరు పనులు పూర్తి చేస్తే శ్రీ మహా విష్ణువుతో పాటుగా పితృ దేవతలు కూడా సంతోషించి శుభప్రదంగా ఆశీర్వదిస్తారు. ఈ నాడు చేసే షట్తిలా కార్యక్రమాలు శ్రీ మహావిష్ణువును ఎంతో తృప్తి పరుస్తాయట. ప్రతీ ఏటా తిలా ఏకాదశిని యధావిధిగా పాటిస్తే ఆ శ్రీమన్నారాయణుడు సంతసించి ఇహలోకంలో సర్వసుఖాలు , మరణానంతరం ఉత్కృష్ట లోకాలు ప్రాప్తింప చేస్తాడు.ప్రకృతికి అనుగుణంగా మన పూర్వీకులు దిశానిర్దేశం చేశారు. ఈ క్రమంలో సంక్రాంతి సందర్భంగా నువ్వుల వాడకాన్ని విధిగా చేశారు. నూల పదార్థాలు మనిషి ఒంట్లో వేడిని పెంచి చలి నుంచి రక్షిస్తాయి. తిలలు (నువ్వులు) శరీరానికి బాగా వేడిని కలిగించే పదార్థం. నువ్వులతో అనేక రకాలైన పిండివంటలు చేస్తారు. ఆహార పదార్థాల్లోనూ వీటి వినియోగం విరివిగా కనిపిస్తుంది. నువ్వులనూనెతో దైవానికి దీపాలను వెలిగించడం ద్వారా గృహంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. నువ్వుల నూనెను శరీరానికి గట్టిగా రాసుకుని నలుగు పెట్టుకుని స్నానం చేస్తే దేహ దారుఢ్యం కలుగుతుంది. శరీరానికి కావల్సిన వేడి అందుతుంది. చలికాలంలో ఇది మరింత విశేషం. స్నాన సమయంలో నీళ్లలో నువ్వులు వేసుకునే సంప్రదాయమూ ఉంది.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మెట్ పల్లి పురపాలక సంఘం ముట్టడి

**మెట్ పల్లి ఫిబ్రవరి 05 (ప్రజామంటలు):**



మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ వారి ఆధ్వర్యంలో మున్సిపల్ పురపాలక సంఘం ముట్టడి కార్యక్రమాన్ని చేశారు అనంతరం కమిషనర్ కి వినతిపత్రం అందించారు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టిలింగం మాట్లాడుతూ ఎమ్మెల్యే ఇంట్లో ఎంతమంది పనిచేస్తున్నారు ఫామ్ హౌస్ లో ఎంతమంది పనిచేస్తున్నారు వివరాలు తెలపాలని అదేవిధంగా కలెక్టర్ కి వివరాలు తెలపాలని మరియు వారిని రి కవర్ చేసుకొని మున్సిపల్ విధుల్లోకి చేర్చుకోవాలని గతంలో మాజీ ఎమ్మెల్యే ఇంట్లో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన జీతభత్యాలను మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే ద్వారా రికవర్ చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నట్టు దీనిపై చర్యలు తీసుకోకపోతే ముందు ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం కౌన్సిలర్ యమ రాజయ్య మర్రి సహదేవ్ రాజేష్, చర్లపెల్లి రాజేశ్వర్ గౌడ్, ఎండి షాకీర్, మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, పట్టణ యూత్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్ అందే మారుతి, రైస్ , ఎస్సీ సెల్ నాయకులు పొట్ట ప్రే, ఉల్లెందుల రమేష్, కొమ్ముల తిరుపతిరెడ్డి, ముఖి కంబ సురేష్ ,షేక్ మొహమ్మద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో సీతారాముల పట్టాభిషేకం మహెూత్సవం

**జగిత్యాల ఫిబ్రవరి 05 (ప్రజామంటలు):**

బాల రాముని ప్రాణ ప్రతిష్ట అయోధ్యలో అంగ రంగ వైభవంగా ప్రాణప్రతిష్ట జరిగాక సీతా రామ కల్యాణం, శ్రీ రామ పట్టాభిషేకం, మొదటి సారిగా మన జగిత్యాల పట్టనంలో జరుగుతుండడం ఎంతో ఆనంద దాయకం. ఫిబ్రవరి 6,7,8, ఈ మూడు రోజులూ మీరు తప్పకుండా హాజరై కార్య క్రమాలను, విజయ వంతం చేయాల్సిందిగా, తమను వేడుకుంటున్నాను. 6 తారీకు పగలు 3 గంటల నుండి మార్కండేయ దేవాలయము నుండి వాసవీ గార్డెన్స్ వరకు శోబాయాత్ర, 7న ఉదయం 8 గంటలు నుండి 8 తారీకు ఉదయం 8 గంటలు వరకు, 24 గంటలు పాటు అఖండ హనుమాన్ చాలీసా పారాయణము, శ్రీ రామ పట్టాభషేకం, సీతారామ కళ్యాణం, ఆనంతరం అన్నదాన కార్యక్రమంతో కార్య క్రమాలు ముగుస్తాయి అని హిందూ బంధువులందరూ తప్పకుండా హాజరై కార్య క్రమాలను విజయవంతం చేయాలని సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం ఒక ప్రకటనలో కోరారు.

## కొర్వి కృష్ణస్వామి పేరున జర్నలిస్టులకు అవార్డులు ఇవ్వాలి



**సికింద్రాబాద్ ఫిబ్రవరి 05 (ప్రజామంటలు ):**

హైదరాబాద్ సిటీ మాజీ మేయర్, పత్రికాధిపతి దివంగత కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ పేరున రాష్ట్రంలోని జర్నలిస్టులకు ఉత్తమ జర్నలిస్టు అవార్డులను ఇవ్వాలని అఖిల భారత ముదిరాజ్ సంఘ అద్యక్షులు పొట్లకాయల వెంకటేశ్వర్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. సొంత డబ్బులతో హైదరాబాద్ సిటీలో ప్రింటింగ్ ప్రెస్ పెట్టి, ప్రజల సంక్షేమం, సమాజ అభివృద్ధి కోసం స్వచ్ఛందంగా కృషి చేసిన కొర్వి కృష్ణస్వామి పేరున జర్నలిస్టులకు అవార్డులు ఇవ్వడం సముచితంగా ఉంటుందన్నారు. అప్పట్లో హైదరాబాద్ లోని ప్రధాన సమస్యలపై అద్యయనం చేసి విక్టోరిల్ పుస్తకంలో ప్రచురించి, దానిని అప్పటి భారత ప్రధాని జవహార్ లాల్ నెహ్రు కు అందించిన గొప్ప వ్యక్తి కొర్వి కృష్ణస్వామి అని అన్నారు. కోవిడ్ పాండమిక్ లో తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా సమాజం కోసం వార్తలు సేకరించిన జర్నలిస్టులను గుర్తించడం ప్రభుత్వం బాధ్యతగా తీసుకోవాలని కోరారు. అలాగే అక్రిడిటేషన్ జర్నలిస్టులు అందరికి ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని ఇల్లు లేదా ఇంటి స్థలం ఇవ్వాలని కోరారు.

## కుక్కల దాడిలో 25 గొర్రెలు మృతి



**కుక్కల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలి**

**వేలేరు ఫిబ్రవరి 05 (ప్రజామంటలు):**

వేలేరు మండలంలోని శాలపల్లి శివారు లక్ష్మీ తండా గ్రామంలో సోమవారం కుక్కల దాడిలో గుగులోతు చిరంజీవి కి చెందిన 25 గొర్రెలుమృతి చెందాయి. మరో 15 తీవ్రంగా గాయపడ్డాయి. బాధితుడి వివరాల ప్రకారం రోజువారి గానే గొర్రెల మందను వ్యవసాయం వద్ద గొర్రెలకు కొట్టంలో ఉంచాడు సోమవారం ఉదయం చిరంజీవి ఇంటికి వెళ్ళగా ఎవరూ లేరని సమయంలో వీధి కుక్కలు ఒక్కసారిగా ఈ దాడిలో 25 గొర్రెలు మృతి చెందగా మరో 15 గొర్రెలు తీవ్రంగా గాయపడ్డాయి విలువ సుమారు రూ.2.50 లక్షల వరకు ఉంటుందని కన్నీటి పర్యంతమయ్యాడు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఇన్ని జరుగుతున్న అధికారులు కానీ నాయకులు కానీ పట్టించు కోవడం లేదని గ్రామంలో కుక్కల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## 7న భారత రాష్ట్ర సమితి కార్యకర్తల సమావేశం



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 05 (ప్రజామంటలు):** ఈనెల 7 న బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం కలదని మండల పార్టీ అధ్యక్షులు మారుపాటి మహేందర్రెడ్డి తెలిపారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశము ముల్కనూర్ వెంకట సాయి గార్డెన్ (ఎస్బిఐ ప్రక్కన) నిర్వహించ బడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్, జడ్పీ చైర్మన్ డా. మారేపల్లి సుధీర్ కుమార్ హాజరుకానున్నారని తెలిపారు. ఈ సమావేశానికి భారస, నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని పిలుపునిచ్చారు.

## ఎల్కతుర్తిలో గవర్నమెంట్ ఐటిఐ కళాశాల నిర్మించాలి



**ఎల్కతుర్తి ఫిబ్రవరి 05 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎల్కతుర్తి బి.ఆర్.ఎస్. నాయకులు అంబాల కార్తీక్ మాట్లాడుతూ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపినటువంటి 65 ఐటిఐ ప్రభుత్వ కళాశాల లో హుస్నాబాద్ నియోజకవర్గం మూడు జిల్లాల కలయికైనటువంటి కూడలి ఎల్కతుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ ఐటిఐ కళాశాల ఏర్పాటుకు హుస్నాబాద్ ఎమ్మెల్యే రాష్ట్రమంత్రి బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చొరవ తీసుకొని మండల కేంద్రంలో ప్రభుత్వ ఐటిఐ కళాశాల ఏర్పాటుకు కృషి చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. మరియు ఈ ప్రభుత్వ ఐటిఐ కళాశాల ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసినట్లయితే ఈ ప్రభుత్వ ఐటిఐ కళాశాల తోనే మండలం అన్ని ప్రవేట్ విద్య వ్యాపార సంస్థలు ఎల్కతుర్తి మండలానికి రావడానికి కూడా ఆసక్తి చూపుతారని ఈ కళాశాల తోనే ప్రారంభమవుతుంది. కళాశాల ఏర్పాటుకు రాష్ట్ర మంత్రి వర్యులు అయినటువంటి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఎల్కతుర్తి మండల కేంద్రానికి ఐటిఐ కళాశాల ని తీసుకురావడానికి చొరవ చూపాలని తెలిపారు. గత ఎన్నికల ప్రచారంలో ఎల్కతుర్తి మండల కేంద్ర ముఖచిత్రం మారుస్తా అని మాటలు రాష్ట్రమంత్రి గుర్తు చేశారు.

## మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి( ఎమ్మార్పీఎస్)



**ఎల్కతుర్తి ఫిబ్రవరి 05 (ప్రజామంటలు):**

ఎల్కతుర్తి మండలంలోని రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య నాయకత్వాన్ని బలపరుస్తూ రాష్ట్ర అధ్యక్షులు ఆదేశానుసారం మరియు ఎంఆర్పిఎస్ రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు హనుమకొండ జిల్లా ఇన్చార్జ్ సాతూరి వెంకన్న హనుమకొండ ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ గంగారపు సుమన్ కుమార్ సమక్షంలో ఎల్కతుర్తి మండల ఎంఆర్పిఎస్ కన్వీనర్ తూముల రాజకుమార్ కో కన్వీనర్లుగా పెండ్యాల ఆనంద్ పాల్, దాట్ల అరుణ్ కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ గంగారపు సుమన్ కుమార్ నియమించడం జరిగింది. ఈ నియమాకాన్ని స్వీకరిస్తూ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యులు సాతూరి వెంకన్న జిల్లా కన్వీనర్ సుమన్ కృతజ్ఞతలు.

## రాష్ట్ర బీడి టేకేదార్ల సంక్షేమ సంఘం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తీగల వెంకన్న ఎన్నిక



**జగిత్యాల ఫిబ్రవరి 05 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర బీడి టేకేదార్ల సంక్షేమ సంఘం రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. ఇట్టి సమావేశంలో తెలంగాణ రాష్ట్ర బీడీ టేకదార్ల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జగిత్యాలకు చెందిన తీగల వెంకన్న ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి సమావేశానికి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు యల్ రూప్ సింగ్, రాష్ట్ర అధ్యక్షులు దుంపల నారాయణ, ఉపాధ్యక్షులు సింగిరెడ్డి అయిలా రెడ్డి, జగిత్యాల జిల్లా అధ్యక్షులు క్యాస మల్లారెడ్డి అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు దాదాపు ఐదు వందల మంది టేకేదార్లు పాల్గొన్నారు.

## మూడో టెస్టుకు విరాట్ కోహ్లీ దూరం!

వ్యక్తిగత కారణాలతో ఇంగ్లండ్‌తో తొలి రెండు టెస్టులకు దూరమైన టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ.. సిరీస్ మొత్తానికి దూరమవుతాడనే వార్తలు సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. ప్రస్తుతం విశాఖలో రెండో టెస్ట్ జరుగుతుండగా.. ఫిబ్రవరి 15 నుంచి రాజ్‌కోట్‌లో మూడో మ్యాచ్ ఆరంభం కానుంది. రాజ్‌కోట్ టెస్టుకు కూడా విరాట్ దూరమవుతాడని సమాచారం తెలుస్తోంది. అయితే ఇందులో ఎంత వాస్తవం ఉందో తెలియాల్సి ఉంది. తాజా నివేదికల ప్రకారం.. భారత క్రికెట్ నియంత్రణ బోర్డు (బీసీసీఐ)కు విరాట్ కోహ్లీ ఇప్పటివరకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదట. మూడో టెస్టుకు తాను అందుబాటులో ఉంటానో లేదో ఇంకా చెప్పలేదట. విరాట్ మళ్లీ తండ్రి కాబోతున్నాడని, ప్రస్తుతం అతను విదేశాల్లో ఉన్నాడని ఓ స్పోర్ట్స్ ఛానెల్ పేర్కొంది.

# రెండో టెస్టులో ఇంగ్లండ్‌పై టీమిండియా ఘన విజయం





వైజాగ్ టెస్టులో టీమిండియా అదరగొట్టింది. హైదరాబాద్ లో ఎదురైన ఓటమికి ప్రతీకారం తీర్చుకుంది. ఇంగ్లండ్‌పై 106 పరుగులు తేడాతో ఘన విజయం సాధించింది. 399 పరుగుల లక్ష్య ఛేదనలోనాలుగో రోజు ఇంగ్లండ్ 292 పరుగులక ఆలౌటైంది. జస్ ప్రీత్ బుమ్రా, రవి చంద్రన్ చెరో మూడు వికెట్లు తీసి ఇంగ్లండ్ నడ్డి విరిచారు. దీంతో ఐదు టెస్టుల సిరీస్ 1-1తో సమమైంది. మూడో టెస్టు ఫిబ్రవరి 15న రాజ్‌కోట్‌లో జరగనుంది. విశాఖపట్నం వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టీమిండియా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. యశస్వి జైస్వాల్ డబుల్ సెంచరీ ఆధారంగా టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 396 పరుగులు చేసింది. జైస్వాల్ కెరీర్‌లో ఇదే తొలి డబుల్ సెంచరీ. అనంతరం ఇంగ్లండ్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 253 పరుగులు మాత్రమే చేయగలిగింది. జస్ప్రీత్ బుమ్రా 6 వికెట్లు తీసి ఇంగ్లండ్ ను కుప్పకూల్చాడు. ఇక రెండో ఇన్నింగ్స్‌లో టీమిండియా 255 పరుగులకు ఆలౌటైంది. శుభ్‌మన్ గిల్ సెంచరీ మినహా మరే బ్యాటర్ చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేదు. ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్ లో బాగానే ఆడింది. అయితే భారత స్పిన్నర్ల ముందు నిలవలేకపోయింది. బెన్ డకెట్‌ను అశ్విన్ అవుట్ చేయగా, ఆ తర్వాత రెండో రోజు రెహాన్ అహ్మద్‌ను ఔట్ చేయడం ద్వారా అక్షర్ ఇంగ్లండ్ ను రెండో దెబ్బ కొట్టాడు. ఓలీ పోప్ అశ్విన్, జో రూట్ అశ్విన్ స్పిన్ మాయాజాలానికి చిక్కారు. ఇక ఇంగ్లండ్ తరుపున అద్భుతంగా బ్యాటింగ్ చేస్తున్న జాక్ క్రౌలీ హాఫ్ సెంచరీ పూర్తి చేసినా కుల్దీప్ యాదవ్ దెబ్బకు బలి అయ్యాడు. ఇక ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ తన వికెట్ ను టీమిండియాకు బహుమతిగా ఇచ్చాడు. శ్రేయాస్ అయ్యర్ వేసిన డైరెక్ట్ త్రోతో అతను రనౌట్ అయ్యాడు. చివర్లో బెయిర్‌స్టో, హార్ట్లీ, షోయబ్ బషీర్‌లను అవుట్ చేయడం ద్వారా బుమ్రా ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌ను ముగించాడు. టీమిండియా బ్యాటర్ శ్రేయాస్ అయ్యర్ బ్యాట్‌తో విఫలమైనా.. ఫీల్డింగ్‌లో మాత్రం అదరగొడుతున్నాడు. వైజాగ్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో ఇప్పటికే సూపర్ రన్నింగ్ క్యాచ్ పట్టిన శ్రేయాస్.. అద్భుత త్రోతో కీలక ఆటగాడిని రనౌట్ చేశాడు. ఆర్ అశ్విన్ వేసిన 53వ ఓవర్ 4వ బంతి బెన్ ఫోక్స్ బ్యాట్ ఇన్‌సైడ్ ఎడ్జ్ తీసుకుని స్క్వేర్ లెగ్ వైపు వెళ్లింది. నాన్ స్ట్రైకర్ బెన్ స్టోక్స్ సింగిల్ కోసం ప్రయత్నించగా.. మిడ్ వికెట్ నుంచి పరుగెత్తుకుంటూ వచ్చిన శ్రేయాస్ డైరెక్ట్ హిట్‌తో రనౌట్ చేశాడు. దాంతో స్టోక్స్ నిరాశగా పెవిలియన్ చేరాడు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. తొలి ఇన్నింగ్స్‌లో ప్రమాదకరంగా మారుతున్న ఓపెనర్ జాక్ క్రాలే (76)ను అద్భుత క్యాచ్‌తో శ్రేయాస్ అయ్యర్ పెవిలియన్ చేర్చాడు. అక్షర్ పటేల్ బౌలింగ్‌లో క్రాలే షాట్ ఆడగా.. బంతి గాల్లోకి లేచింది. బ్యాక్‌వర్డ్ పాయింట్‌లో ఫీల్డింగ్ చేస్తున్న శ్రేయాస్.. వెనక్కి పరిగెత్తి డైవ్ చేసి మరీ బంతిని అందుకున్నాడు. విశాఖ టెస్ట్ మ్యాచ్‌లోశ్రేయాస్ రెండు ఇన్నింగ్స్‌లో కలిపి 56 (27, 29) పరుగులు మాత్రమే చేసిన విషయం తెలిసిందే.

# దిగ్గజాలను అధిగమించిన రవిచంద్రన్ అశ్విన్!

టీమిండియా వెటరన్ ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అరుదైన ఘనత సాధించాడు. ఇంగ్లండ్‌పై టెస్టు క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్‌గా యాష్ రికార్డులకెక్కాడు. వైజాగ్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో ఓలీ పోప్‌ను ఔట్ చేసిన అశ్విన్.. ఈ అరుదైన ఘనతను అందుకున్నాడు. ఇప్పటివరకు ఇంగ్లండ్‌పై అశ్విన్ 96 వికెట్లు పడగొట్టాడు. అంతకముందు ఈ రికార్డు భారత మాజీ లెగ్ స్పిన్నర్ భగవత్ చంద్రశేఖర్ పేరిట ఉంది. భగవత్ చంద్రశేఖర్ 1964–79 మధ్య ఇంగ్లండ్‌పై టెస్టుల్లో 95 వికెట్లు పడగొట్టాడు. 45 ఏళ్ల పాటు ఈ రికార్డు చంద్రశేఖర్ పేరుపై ఉండగా.. తాజాగా రవిచంద్రన్ అశ్విన్ బ్రేక్ చేశాడు. ఈ జాబితాలో అనిల్ కుంబ్లే (92), బిషన్ సింగ్ బేడీ (85), కపిల్ దేవ్ (85), ఇషాంత్ శర్మ (67) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఈ మ్యాచ్‌లో అశ్విన్ మరో వికెట్ పడగొడితే.. టెస్టు క్రికెట్‌లో 500 వికెట్లు సాధించిన క్లబ్‌లో చేరుతాడు. అశ్విన్ భారత జట్టులో బంతితోనే కాకుండా బ్యాట్‌తో కూడా కీలక సభ్యుడిగా ఉన్నాడు. 2021లో చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో యాష్ సెంచరీ బాదాడు. ఉప్పల్ టెస్టులో ఆరు వికెట్లు తీసిన ఆర్ అశ్విన్.. వైజాగ్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. 12 ఓవర్లలో 61 పరుగులు ఇచ్చి.. ఒక్క వికెట్ కూడా తీయలేదు. రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం తన మాయాజాలం చూపాడు. మూడో రోజు బెన్ డకెట్ (28)ను ఔట్ చేసిన అశ్విన్.. నాలుగో రోజు రెండు కీలక వికెట్లు పడగొట్టి భారత్‌ను పోటీలోకి తెచ్చాడు. ప్రమాదకరమైన ఓలీ పోప్ (23), జో రూట్ (16)లను యాష్ పెవిలియన్ చేర్చాడు. యాష్ మరో వికెట్ తీయాలని ఫాన్స్ కోరుకుంటున్నారు.



## గాయంతో 3వ టెస్ట్‌కు శుభ్‌మన్ గిల్ దూరం!



విశాఖపట్నం టెస్టులో నాలుగో రోజు టీమ్ ఇండియాకు మరో బ్యాడ్ న్యూస్ వినిపించింది. ఈ వార్త టీమ్ ఇండియాలో ఆందోళనను మరింత పెంచింది. విషయం శుభ్‌మన్ గిల్‌కి సంబంధించినది కావడంతో ఉద్రిక్తత కూడా నెలకొంది. రెండో ఇన్నింగ్స్‌లో శుభ్‌మన్ గిల్ సెంచరీ చేయడంతో భారత జట్టు ఇంగ్లండ్‌కు 399 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. కానీ, ఈ స్కోరును కాపాడుకునేందుకు నాలుగో రోజు టీమ్ ఇండియా మైదానంలోకి వచ్చేసరికి ఆటగాళ్లందరిలో శుభ్‌మన్ గిల్ కనిపించలేదు. అతను గాయపడినట్లు తేలింది. దీని కారణంగా అతను ఫీల్డింగ్ చేసేందుకు రాలేదు. దీంతో సబ్‌స్టిట్యూట్ ప్లేయర్‌గా సర్ఫరాజ్ ఖాన్ వచ్చాడు. ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే శుభ్‌మన్ గిల్ ఎప్పుడు గాయపడ్డాడు? అసలు గాయమెలా అయ్యింది అంటూ సోషల్ మీడియాలో ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. అసలు మైదానంలోకి రావడం కష్టంగా మారేంత గాయం ఎలా అయింది అంటున్నారు. గిల్ తన కుడి చేతి వేలికి గాయమైంది. నొప్పిని భరించాడు. అతను రెండవ ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేసి సెంచరీ కూడా చేశాడు. కానీ, నాల్గవ రోజు మైదానం నుంచి నిష్క్రమించాడు. ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే, శుభమాన్ గిల్ కాకపోతే ఎవరు? అంటే, అతను ఫీల్డ్‌కి మైదానంలోకి రాకపోతే, అతని స్థానంలో ఎవరు వచ్చారు? అయితే ఈ ప్రశ్నకు సమాధానం సర్ఫరాజ్ ఖాన్. విశాఖపట్నం టెస్టులో నాలుగో రోజు 399 పరుగుల లక్ష్యంతో టీమిండియా మైదానంలోకి రాగా, గిల్ స్థానంలో సర్ఫరాజ్ ఖాన్ వచ్చాడు. గిల్ గాయం అంత తీవ్రంగా లేదని ఇప్పుడు భావిస్తున్నారు. తద్వారా మూడో టెస్టులో టీమిండియాకు అందుబాటులో ఉండగలడు. అయితే, ప్రస్తుతం గాయం తీవ్రతకు సంబంధించి ఎటువంటి సమాచారం అందుబాటులో లేదు. అంతకుముందు, ఇంగ్లాండ్ శిబిరం కూడా దాని అతిపెద్ద బ్యాట్స్‌మెన్ జో రూట్ గాయపడిన వార్త వచ్చినప్పుడు గాయాలతో పోరాడుతున్నట్లు కనిపించింది. మూడో రోజు ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు రూట్ వేళ్లకు గాయమైంది. ఆ తర్వాత అతను మైదానం నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది. 399 పరుగుల టార్గెట్‌తో బరిలోకి దిగిన ఇంగ్లండ్ ప్రస్తుతం 6 వికెట్లు కోల్పోయి 194 పరుగులు చేసింది. బెయిర్ స్టో 26, జాక్ క్రాలే 73, బెన్ డకెట్ 28, రెహాన్ అహ్మద్ 23, ఓలీపోప్ 23, రూట్ 16 పరుగులు చేసి పెవిలియన్ చేరారు. భారత బౌలర్లలో అశ్విన్ 3, కుల్దీప్, అక్షర్ పటేల్, బుమ్రా తలో వికెట్ పడగొట్టారు. కాగా, ఇంగ్లండ్ విజయానికి మరో 205 పరుగులు చేయాల్సి ఉండగా, భారత జట్టు విజయానికి మరో 4 వికెట్ల దూరంలో నిలిచింది.

# శ్రేయస్ అయ్యర్ .. ఇక కష్టమే!

### మాజీ క్రికెటర్ ఆసక్తికర వ్యాఖ్యలు



సీనియర్ ప్లేయర్స్ ఛతేశ్వర్ పుజారా, అజింక్య రహానే టెస్ట్ జట్టులో ఉండటంతో.. మొన్నటివరకూ శ్రేయస్ అయ్యర్‌కు టీమిండియాకు ఆడే అవకాశాలు పెద్దగా రాలేదు. ఒకవేళ వచ్చినా 1–2 మ్యాచులకే పరిమితం అయ్యాడు. సీనియర్లు ఇద్దరు ఫామ్ కోల్పోయిన నేపథ్యంలో శుభ్‌మన్ గిల్, శ్రేయాస్ అయ్యర్‌లకు సెలక్టర్లు అవకాశం ఇచ్చారు. మిడిలార్డర్‌లో జట్టును ఆదుకుంటారని ఆశిస్తే.. వరుసగా విఫలం అయ్యారు. ఎట్టకేలకు గిల్ ఇంగ్లండ్‌తో రెండో టెస్టులో సెంచరీ చేయగా.. శ్రేయస్ మాత్రం పేలవ ఫామ్ కొనసాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఇంగ్లండ్‌తో చివరి మూడు టెస్టులకు అతడిని ఎంపిక చేయడం కష్టమేనని మాజీ క్రికెటర్లు అంటున్నారు. ఇంగ్లండ్‌తో తొలి టెస్టులో శ్రేయస్ అయ్యర్ 35, 13 పరుగులు చేశాడు. రెండో టెస్టులో 29, 27 పరుగులు చేశాడు. శుభారంభాలను శ్రేయస్ మరోసారి సద్వినియోగం చేసుకోలేకపోయాడు. ఓవైపు కుర్రాడు యశస్వి జైస్వాల్ సెంచరీ, హాఫ్ సెంచరీలు బాదుతుంటే.. సీనియర్ అయిన శ్రేయస్ ఫిఫ్టీ మార్క్ కూడా అందుకోలేకపోతున్నాడు. చివరిసారిగా అతడు 2022 డిసెంబర్‌లో హాఫ్ సెంచరీ చేశాడు. శ్రేయస్ ఫామ్‌పై భారత మాజీ పేసర్ జహీర్ ఖాన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఫామ్ ఎంత కీలకమో శ్రేయస్ ఇప్పుడు అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని, జట్టుతో పాటు అతడికీ ఫామ్ చాలా ముఖ్యం అని జహీర్ పేర్కొన్నాడు. 'ఫామ్ ఎంత కీలకమో శ్రేయస్ అయ్యర్ అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. జట్టుతో పాటు అతడికీ ఫామ్ చాలా ముఖ్యం. ఇప్పటికే చాలాసార్లు అవకాశాలు వచ్చాయి. ఒక్క మంచి ఇన్నింగ్స్ ఆడలేదు. ఒక్క పేసర్ మాత్రమే ఇంగ్లండ్ జట్టులో ఉండగా.. మిగతావారంతా స్పిన్నర్లే. కాస్త కుదురుకుని పరుగులు చేస్తే బాగుండేది. ఇంగ్లండ్‌తో చివరి మూడు టెస్టులకు త్వరలో జట్టును ఎంపిక చేయాల్సి ఉంది. శ్రేయస్‌ను జట్టులో కొనసాగించాలా? వద్దా? అనే విషయంపై సెలక్టర్లకు ఓ క్లారిటీ ఉంది. కేఎల్ రాహుల్ వచ్చే అవకాశాలు ఉన్నాయి. రజత్ పటిదార్ అరంగేట్రం చేయగా.. సర్ఫరాజ్ ఖాన్ అరంగేట్రం కోసం ఎదురు చూస్తున్నాడు. జట్టులో ఇప్పుడు తీవ్ర పోటీ ఉంది. శుభ్‌మన్ గిల్ సెంచరీ చేసి తన స్థానాన్ని కాపాడుకున్నాడు' అని జహీర్ ఖాన్ అన్నాడు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com